

ఐలాపూర్ బాధితులకు న్యాయం చేయాలి

అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఐలాపూర్ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని.. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలినీ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే భవన్లో మంగళవారం జరిగిన సీపీఐ(ఎం) సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మండలం ఐలాపూర్, ఐలాపూర్‌తాండలో పేదలు నిర్మించుకున్న ఇండ్లను.. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం కూల్చివేయడం సరికాదన్నారు. ఇల్లు కూల్చివేయడంతో వారంతా నిరాశ్రయులుగా మారారన్నారు. అవినీతికి పాల్పడి అక్రమంగా ఇంటి పర్మిషన్లు ఇచ్చిన స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెద్దలను వదిలి పేద ప్రజలపై ప్రతాపం చూపడం సరికాదని హెచ్చరించారు. ఒకవైపు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెబుతూనే.. తిరిగి ప్రభుత్వమే ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల లంచగొండితనంలో పేదలే బలయ్యారన్నారు. ఇల్లు కూల్చివేసిన బాధితులందరికీ న్యాయం చేయాలని లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో వారికి అండగా నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహ రెడ్డి, యాదగిరి, అశోక్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 17 మే 2023



నిప్పుల కొలిమి

- మండుటెండలకు మాడిపోతున్న జనం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 41 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- బయటకెళ్లేందుకు జంకుతున్న ప్రజలు
- తల్లడిల్లుతున్న పిల్లలు, వృద్ధులు
- ఉపాధి కూలీలు, కంపెనీ, హమాలీ కార్మికులు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచన

భానుడి భగభగలతో పగటి పూట నిప్పుల కొలిమిగా మారుతోంది. మండుటెండలకు జనం మాడిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో జీవరాసులన్నీ విలవిలలాడుతున్నాయి. పొద్దునే ఎండ తీవ్రత మొదలవుతోంది. రాత్రి వరకూ వాతావరణం నిప్పుల కొలిమిలా మండుతుండడంతో జనం తట్టుకోలేకపోతున్నారు. ఎండలకెళ్లాలంటే జనం జంకుతున్నారు. రెక్కాడితే తప్ప డొక్కాడని శ్రమ జీవులైన ఉపాధి కూలీలు, భవన నిర్మాణ, కంపెనీ, హమాలీ కార్మికులు పొద్దంతా ఎండలోనే పని చేస్తూ తల్లడిల్లిపోతున్నారు. ఎండల తాకిడి నుంచి ఉపసమనం పొందేందుకు జనం చల్లటి పానీయాలు తీసుకుంటున్నారు. ఉక్కపోతను తట్టుకోలేక కూలర్లు, ఫ్యాన్ల కింది నుంచి కదలట్లేదు. మరోవారం పాటు భానుడి ప్రతాపం మరింత తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉన్నట్టుండి వాతావరణం వేడెక్కింది. ఊహించని రీతిలో ఎండలు కాస్తున్నాయి. మే మొదటి వారం వరకు వర్షాలు పడడంతో ఎండల ప్రభావం కనిపించలేదు. వారం నుంచి ఎండలు మండిపోతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరిగింది. సంగారెడ్డి జిల్లాలో 41 నుంచి 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 40 నుంచి 41 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సంగారెడ్డి, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, ఆందోల్, నర్సాపూర్, మెదక్, గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ నియోజకవర్గాలే కాకుండా మండల కేంద్రాల్లో ఎండల ప్రభావంతో జనం రోడ్లమీదికొచ్చేందుకు జంకుతున్నారు. ఊర్లల్లో సైతం పొద్దుగాల తప్ప పగటి పూట కాలుకదిపే పరిస్థితిలేదు. అనివార్యంగా పనిచేయాల్సిన శ్రామికజనం మాత్రమే ఎండల్ని సైతం తట్టుకుని పనిచేస్తున్నారు. జిల్లాలో ఒక్కసారిగా పగటి ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగే సరికి జనం తట్టుకోలేకపోతున్నారు. మూడు రోజులుగా మూడు జిల్లాల్లో 37, 39, 30 డిగ్రీల ఉష్ణోగ్రతలుండేవి. మంగళవారం ఏకంగా సంగారెడ్డిలో 42 డిగ్రీల ఎండలు కాశాయి. సిద్దిపేట, మెదక్‌లోనూ 40 డిగ్రీలకు చేరుకుంది. రాబోయే మూడు రోజుల ఎండల తీవ్రత మరింత ముదిరే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడిస్తుంది.

ఉక్కపోతతో బిత్తరపోతున్న జనం

పగటి ఉష్ణోగ్రతలు మండిపోతుండడంతో ఉక్కపోత అధికమైంది. వేడి వాతావరణాన్ని తట్టుకోలేక జనం అల్లాడిపోతున్నారు. పొద్దున తెల్లారేసరికి ఎండ కాస్తుంది. మధ్యాహ్నం పూట సూర్యుడు ఉగ్రరూపం దాల్చిన చందంగా మండిపోతుండడంతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇళ్లు, కార్యాలయాల్లోంచి బయటకెళ్లట్లేదు. ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల కిందే ఉండిపోతున్నారు. కరెంట్ పోతే ఆ సమయం నరకంగా ఫీలవుతున్నారు. వృద్ధులు, పిల్లలు వాతావరణాన్ని తట్టుకోలేక అనారోగ్యం పాలువుతన్నారు. ఎండదెబ్బ తగిలి వాంతులు, విరేచనాలు చేసుకుంటున్నారు. పటాన్‌చెర్వు, సంగారెడ్డి, బొల్లారం, బొంతపల్లి, జిన్నారం, గుమ్మడిదల, జహీరాబాద్, తూప్రాన్, నర్సాపూర్, కౌడిపల్లి, గజ్వేల్ వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతల మంటతో పాటు కంపెనీల్లోంచి ఉండే వేడిని తట్టుకోలేకపోతున్నారు. బైయిల్డ్ సెక్షన్‌లో పనిచేసే కార్మికులు తల్లడిళ్లుతున్నారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నందున హమాలీలు, కూలీలు ఎండల్లోనే పనిచేయాల్సి వస్తుంది. ఎండల్లో బరువులు మోస్తున్నారు. ఉపాధి కూలీలు ఎండల్లోనే పనిచేస్తున్నారు. చలువ పందిళ్లు లేవు. తాగడానికి నీళ్లులేక ఎండల్లో పనిచేసి నీరసించిపోతున్నారు. వడదెబ్బకు గురవుతున్నారు. నిర్మాణ రంగంలోనూ కార్మికులు, కూలీలు పనిచేస్తూ అల్లాడిపోతున్నారు. ప్రయాణాలు చేయడం కష్టంగా మారింది. ట్రాన్స్‌పోర్టు రంగంలో డ్రైవర్లు, క్లీనర్లు ఇంజన్ వేడి, సూర్యుడి తాగికితో అల్లాడిపోతున్నారు. దూర ప్రాంతాలకు వాహనాల్ని నడుపుతూ ఇబ్బందులు పడుతున్నారు.

శీతల పానీయాలకు గిరాకీ

ఎండల నుంచి ఉపసమనం కోసం ప్రజలు శీతల పానీయాలు తీసుకుంటున్నారు. వీధుల్లో పండ్ల జ్యూస్, చెరకు, నిమ్మరసం, మజ్జిక, లస్సీ, బాదంపాలు, ఐస్‌క్రీమ్ వంటివి తీసుకుంటున్నారు. చలువనిచ్చే పుచ్చకాయ, కర్బూజ వంటి పండ్లను కొనుగోలు చేస్తున్నారు. జనంతో ఐస్‌క్రీమ్, జ్యూస్ సెంటర్లకు గిరాకీ పెరిగింది. వాణిజ్య పరంగా బీర్ల అమ్మకాలు కూడా పెరిగాయి.

జాగ్రత్తలు తీసుకోవాలి



ఎండల తీవ్రత పెరిగినందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి. తరచూ నీళ్లు తాగాలి. ఎండ అధికంగా ఉన్నప్పుడు బయటికెళ్లకూడదు. వెళ్లాల్సి వస్తే చేతిరూమాల్, ఇతర నీడనిచ్చే గొడువులు, టవల్స్ వాడాలి. ఎండల్లో తిరిగి రాగానే నీళ్లు, ఇతర పదార్థాలేవీ వెంటనే తీసుకోవద్దు. శరీర ఉష్ణోగ్రత కాస్త చల్లబడిన తర్వాతనే నీరు, పదార్థాలు తీసుకోవాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి. ఎండలో వెళ్లి వడదెబ్బకు గురైన వెంటనే ఆసుపత్రులకెళ్లాలి. వైద్యుల సలహాలు తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడే వారు, చిన్న పిల్లలు, వృద్ధులు మరిన్ని జాగ్రతలు పాటించాలి.

– డాక్టర్ రాజు గౌడ్, ప్రముఖ వైద్య నిపుణులు

నకిలీ విత్తనాల చెలామణిని అణిచివేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి



నవతెలంగాణ కొండపాక

నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులతో కలిసి మంత్రి నిరంజన్‌రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి రాష్ట్రంలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని సూచించారు. తెలంగాణ సాధించిన 9 ఏండ్ల కాలంలో ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, ధాన్యం కొనుగోలు, సబ్సిడీతో ఎరువులు, విత్తనాల సరఫరా తదితర రైతు సంక్షేమ కోసం దేశంలో ఏ రాష్ట్రం ఖర్చు చేయని విధంగా తెలంగాణలో రూ.4.50 లక్షల వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. తెలంగాణలో ఉత్పాదకత పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందన్నారు. ప్రకృతి సైతం రైతులకు అనుకూలించిందన్నారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. వానాకాలం సాగుకు సంబంధించి 18 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఆంధ్ర, గుజరాత్ తదితర ప్రాంతాల నుంచి నకిలీ సీడ్ మన రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ నిర్వహణ వంటి చిన్న చిన్న లోపాలను గుర్తించిన సవరించుకోవాలన్నారు. పోలీసు అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగించాలని డీజీపీ అంజనీకుమార్ సూచించారు. గతేడాది నకిలీ విత్తనాల బెడద లేకుండా కట్టడి చేశారని, ప్రస్తుతం కూడా అదే స్పూర్తితో పని చేయాలని అన్నారు. పదేపదే నకిలీ విత్తనాల దందా నిర్వహించే వారిని గుర్తిస్తూ, అవసరమైతే పీడీ యాక్టు పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాల కేసులతో సంబంధం కలిగిన పాత నేరస్తులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత, అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ తదితర సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. సీఐటీయు సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం మంగళవారం సందబోయిన ఎల్లయ్య అధ్యక్షత జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. గ్రామాలలో మహిళల చేత గ్రూపులు, సంఘాలు ఏర్పాటు చేయడంలో, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని ప్రభుత్వానికి మహిళలకు మధ్య వారధిగా ఉంటూ పని చేస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు. వీవోఏలకు రూ.10 లక్షల సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.5 లక్షలు కల్పించాలని, మహిళలకు ఇచ్చినటువంటి రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కళావతి, బండ్ల స్వామి, ఎం. పద్మా, జిల్లా కోశాధికారి జి. భాస్కర్, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి కుమార్, ఇప్పకాయల శోభ, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య,వేణుగోపాల్, మామిడాల కనకయ్య, కృష్ణమూర్తి,రాళ్లబండి భాస్కర్, రాపాక కుమార్, ఎల్లయ్య, ఆరుట్ల రవి పాల్గొన్నారు



నవ తెలంగాణ-మెదక్ టౌన్



వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ తదితర సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏ.మహేందర్ రెడ్డి, బసవరాజు డిమాండ్ చేశారు. సీఐటీయూ కేవల్ కిషన్ భవనంలో ఐకేపీ వీవోఏల జిల్లా కమిటీ సమావేశం ఏ.మహేందర్ రెడ్డి అధ్యక్షత మంగళ వారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలన్నారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశ్, వెంకటేష్, శ్రీశైలం, స్వరూప, నర్సింలు, కవిత, అశోక్, లక్ష్మీ, రాజేశ్వరి, నాగరాజు వీవోఏలు పాల్గొన్నారు.

ఐలాపూర్, ఐలాపూర్‌తండా బాధితులకు న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామం, ఐలాపూర్‌తాండాల పరిధిలో గల ప్రభుత్వ భూముల్లో దళారుల చేతిలో మోసపోయి ఇండ్ల నిర్మాణం చేసిన బాధితులకు అండగా ఉంటామని, ప్రభుత్వంతో చర్చించి పూర్తి న్యాయం అందించేందుకు కషి చేస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో.. ఇటీవల రెండు గ్రామాల పరిధిలో మోసపోయిన బాధితులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాం నవాబుల కాలంలో ఐలాపురం గ్రామ పరిధిలోని 1200 ఎకరాల భూమిని వ్యవసాయ క్షేత్రంగా వినియోగించే వారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం తామే భూ యజమానులంటూ పలువురు కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు స్టేటస్కో విధించిందన్నారు. తదనంతరం పలువురు విద్యుత్ ఉద్యోగులు సొసైటీగా ఏర్పడి రాజగోపాల్ నగర్ పేరుతో భూములు కొనుగోలు చేసిన సమయంలోనూ.. రైతులు కేవలం వ్యవసాయం మాత్రమే చేయాలని.. ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని.. తుది తీర్పు వచ్చేవరకు కొనసాగించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినట్టు గుర్తు చేశారు. 2001లో తాను పటాన్‌చెరు ఎంపీపీగా ఉన్నప్పుడు అప్పటి జాయింట్ కలెక్టర్ భీం నాయక్ సమక్షంలో గ్రామానికి చెందిన రైతులకు పట్టాపాస్ పుస్తకాలు అందించినట్టు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా అభివద్ధి చెందడంతో.. కొందరు దళారులు స్థానిక పరిస్థితులపై అవగాహన లేని వారికి తక్కువ ధరకే ప్లాట్లు అమ్ముతున్నామంటూ నిరుపేదలను, దినసరి కార్మికులను, రోజు కూలినాలి చేసుకునే పేద ప్రజలను మోసగించి రెండు గ్రామాల పరిధిలో వ్యవసాయ భూములను ప్లాట్లుగా విభజించి నోటరీల పేరుతో విక్రయించారన్నారు. ఐలాపూర్, ఐలాపూర్ తాండా పరిధిలో ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా ఇల్లు నిర్మాణం చేస్తున్నారంటూ 52 మంది వ్యక్తులు ముఖ్యమంత్రి కార్యాల యం, భూ పరిపాలన విభాగం, రెవిన్యూ శాఖ, జిల్లా కలెక్టర్, స్థానిక అధికారులకు, హైకోర్టుకు ఫిర్యాదులు చేశారన్నారు. వీరి ఫిర్యాదుల ఆధారంగా అక్రమంగా నిర్మించిన ఇళ్లను తొలగించాలని కోర్టు ఆదేశించడం జరిగిందన్నారు. తెలిసీతెలియక, కోర్టు ఉత్తర్వులపై అవగాహన లేక, రూపాయి రూపాయి దాచిపెట్టి స్థలాలను కొనుగోలు చేసి, ఇల్లు కట్టుకొని నష్టపోయిన నిరుపేద బాధితులందరికీ తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కోర్టు తుది తీర్పు రైతులకు అనుకూలంగా వస్తే.. నోటరీలపై కొనుగోలు చేసిన బాధితులందరికీ రిజిస్ట్రేషన్ చేయించడంతో పాటు, ప్రభుత్వం అందించే గహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు అందిస్తానన్నారు. ప్రతి అవకాశాన్ని రాజకీయం చేయాలనుకుని ప్రతిపక్ష పార్టీ నాయకులు రెచ్చగొట్టేందుకు వస్తారని, వారి మాయ మాటలను నమ్మకుండా ఓపికతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని పేదల కష్టనష్టాలు తనకు తెలుసునన్నారు. అతి త్వరలో బాధితులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, డీఎస్పీ భీమ్ రెడ్డి, ఐలాపూర్ సర్పంచ్ మల్లేష్, ఐలాపూర్ తాండ నాయకులు రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళ పథకం ప్రతిష్టాత్మకమైనది

సంగారెడ్డి కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-జిన్నారం



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరోగ్య మహిళా పథకం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జిన్నారం, రామచంద్రాపురం, ఝరాసంఘం, బిలాల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పైలెట్ పథకం కింద ప్రత్యేకంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రతి మంగళవారం ప్రత్యేకంగా మహిళలకు వివిధ రకాల పరీక్షలు, చికిత్స ఇతరత్రా అంశాలపై వైద్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే వారికి వివరిస్తారన్నారు. నోటి క్యాన్సర్, గర్భాశసుక ద్వారా క్యాన్సర్ లక్షణాలు, మూత్ర నాల ఇన్ఫెక్షన్ లక్షణాలు, సూక్ష్మ పోషకాహార లోపం వల్ల కలిగే పరిస్థితులు, పిసిఓఎస్ లక్షణాలు, రూమ్ క్యాన్సర్ లక్షణాలు, పిఐడి, సుఖ వ్యాధులు, మోనోపాజ్, రుతుక్రమ సమస్యలు, వృంధత్వం, శరీర బరువు, కుటుంబ నియంత్రణ ఇలాంటి అంశాలపై ప్రత్యేకంగా మహిళలకు ఆరోగ్య సంబంధిత అంశాలపై వివరిస్తారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 85శాతం డెలివరీలు జరుగుతున్నాయన్నారు. జిన్నారం పీహెచ్సీ తనిఖీల్లో భాగంగా ఆరోగ్య మహిళా పథకం ఇక్కడ ఏ విధంగా అమలవుతుందంటూ స్థానిక డాక్టర్ కోమల్, ఆసుపత్రి ఏఎన్ఎం లను, ఆశ వర్కర్లను ప్రశ్నించారు. ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్న కూడా వాటిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేలా మరింతగా అవగాహన కల్పించేందుకు ఆసుపత్రి సిబ్బంది కషి చేయాలన్నారు. ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కోసం ఆస్పత్రి ముందు గోడలకు పెద్దగా చార్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఏఎన్ఎంను సాధారణ వ్యక్తికి బీపీ ఎంత ఉండాలి అని ప్రశ్నించగా తడబడుతూ సమాధానం వచ్చింది. వెంటనే డిఎం అండ్ హెచ్వో డాక్టర్ గాయత్రి దేవి కల్పించుకొని సరిగ్గా వివరించండి అని చెప్పారు. అనంతరం సర్పంచ్ అంతిరెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ గతంలో కంటే ప్రస్తుతం జిన్నారం ఆసుపత్రి సేవలు కాస్త మెరుగయ్యాయని కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ శరత్ వెంట , స్థానిక సర్పంచ్ అంతి రెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, సంగారెడ్డి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి, మాతా శిశు సంక్షేమ శాఖ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్ రెడ్డి, జిన్నారం పీహెచ్ శ్రీ డాక్టర్ కోమల్, జిన్నారం తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్, ఐకెపి ఎపిఎం నరేందర్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సోలక్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంపై ఆగ్రహం

ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మండలంలోని సోలక్పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ నిర్వహణ తీరు సరిగ్గా లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మేలు చేసే విధంగా ఏర్పాట్లు కార్యక్రమాలు ఉండాలని కలెక్టర్ సూచించారు.

నడిరోడ్డుపై ముళ్లకంచె వేసి రైతుల నిరసన

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపణ

నవతెలంగాణ వెల్దుర్తి



ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకుందని ఆరోపిస్తూ రైతుల ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ నత్త నడకన నడవటంతో లారీలు రాక.. తూకం వేయక రైతులు నీరసించి పోయారు. మంగళవారం రోడ్డుపై ముండ్లకంచె వేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే తెగుళ్ల, వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయామని, పండిన కాస్త పంట కూడా కొనుగోలు చేసేందుకు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక బస్తాపై అదనంగా ఒక కిలో 300 గ్రాములు అదన తూకం వేస్తున్నప్పటికీ లారీల కొరత వలన ఎక్కడికక్కడ ధాన్యం బస్తాలు నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి లారీల కొరతను తీర్చాలని, తమ ధాన్యాన్ని రైస్ మిల్లులకు చక చక తరలించాలని రైతుల డిమాండ్ చేశారు.

మహిళ ఆరోగ్య శిబిరాలకు మంచి స్పందన

నవతెలంగాణ వెల్దుర్తి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన మహిళ ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన మహిళ ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సౌజన్యతో మాట్లాడారు. మంగళవారం జరిగిన మహిళ క్లినిక్‌కు వచ్చిన సంఖ్యను ఎమ్మెల్యే మదన్ రెడ్డికి డాక్టర్ సౌజన్య తెలిపారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆంజనేయులు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు అన అధికారులు పాల్గొన్నారు.

ఫోర్జరీ లైసెన్స్‌తో ఆర్టీసీలో డ్రైవరు ఉద్యోగం

ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

నవ తెలంగాణ నర్సాపూర్



నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా ఫోర్జరీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్‌తో ఒక వ్యక్తి ఉద్యోగం చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. నర్సాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గౌడ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నాడు. అయితే చిలిపి చెడు మండలం చండూర్ గ్రామానికి చెందిన విష్ణు అనే వ్యక్తితో అనిల్ కుమార్ గౌడ్‌కు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయంతో తనకు డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని విష్ణుకు అనిల్ కుమార్ గౌడ్ తన డ్రైవింగ్ లైసెన్స్‌ను వాట్సాప్ ద్వారా పంపించాడు. ఈ క్రమంలో అనిల్ కుమార్‌గౌడ్ ఇంటి పనుల్లో నిమగ్నమయ్యాడు. అనిల్ కుమార్‌గౌడ్ డ్రైవింగ్ లైసెన్స్‌పై తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చాకలి కృష్ణ ఫొటో అతికించి విష్ణు ఫోర్జరీ చేశాడు. ఈ ఫోర్జరీ లైసెన్స్‌తో కృష్ణ నర్సాపూర్ ఆర్టీసీ బస్ డిపోలో ప్రైవేట్ బస్సు డ్రైవర్ గా ఉద్యోగం పొంది ఆరు నెలలుగా విధులు నిర్వహిస్తున్నాడు. తన లైసెన్సును ఫోర్జరీ చేసి కృష్ణ ఆర్టీసీలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడని అనుమానం వచ్చిన అనిల్ కుమార్ గౌడ్ సోమవారం ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో డిపో ఇంచార్జి లక్ష్మణ్, సిబ్బంది వెంకటేష్‌గౌడ్ మంగళవారం ఇరువురిని డిపోకు పిలిపించి విచారణ చేపట్టారు. ఈ విచారణలో అనిల్ కుమార్ గౌడ్ లైసెన్స్‌ను ఫోర్జరీ చేసి కృష్ణ ఉద్యోగం చేస్తున్నట్టు నిర్ధారణ అయ్యింది. దీంతో కృష్ణ వద్ద ఉన్న ఫోర్జరీ లైసెన్సులు ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని డిపో ఇన్చార్జి లక్ష్మణ్ తెలిపారు.

జిల్లాలో పాలీసెట్-2023కు ఏర్పాట్లు పూర్తి


నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్‌లోని మూడు సంవత్సరాల ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కోసం ఈ నెల 17న జరిగే పాలీసెట్-2023 నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా సమన్వయకర్త డాక్టర్. ఎం. శ్రీనివాసులు, సహాయ సమన్వయకర్త జి. మల్లికార్జున్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 2760 మంది విద్యార్థులు హాజరవుతారన్నారు. పాలీసెట్ 2023కు సంగారెడ్డి పట్టణంలో 7 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఉదయం 9:30 లోపు చేరుకోవాలని సూచించారు. 10:00 గంటల నుంచి అనుమతిస్తామన్నారు. 11:00 గంటల తరువాత నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ పై ఫోటో ప్రింట్ కాని వారు పాస్ పోర్ట్ సైజు ఫోటో అతికించుకొని ఎవరైనా గజిటెడ్ అధికారితో ధ్రువీకరణ చేసుకోవాలన్నారు. https://polycetts.nic.in నుంచి హాల్‌టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, హెచ్బి పెన్సిల్, బ్లాక్ / బ్లూ బాల్ పాయింట్ పెన్, ఎరేజర్ తెచ్చుకోవాలన్నారు. సెల్‌ఫోన్, స్మార్ట్ ఫోన్, క్యాలిక్యులేటర్, తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు పరీక్ష మధ్యలో టాయిలెట్‌కు అనుమతించరని వెల్లడించారు.

నవతెలంగాణ

సంగారెడ్డి

బుధవారం 17 మే 2023



పాఠశాలలు, కళాశాలల్లో మరమ్మత్తులు చేయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే మరమ్మతులు చేయించాలని ఆల్ ఇండియా పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ శరత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి. రవి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలలో, కళాశాలలో మరమ్మత్తులు, పరిసరాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, నీటి ట్యాంకులు శుభ్రం చేయించాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో మరుగుదొడ్లు, నీటి ట్యాంక్‌ల శుభ్రత, అలాగే తరగతి గదుల్లో ఫ్యాన్‌లు, లైట్లు మరమ్మత్తు చేయించి వినియోగానికి సిద్ధంగా చేయాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వీఆర్‌ఏల వినతి

నవతెలంగాణ-జహీరాబాద్



వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని వీఆర్‌ఏల సంఘం జిల్లా చైర్మెన్ నాగరాజు ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ సమస్యను ఉ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మునిపల్లి

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో చేరడానికి ఈ నెల 16వ తేదీ నుంచి 25వ వరకు ఆదర్శ స్కూల్, కాలేజ్‌లో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మోడల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఎంపీసీ, బైపిసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఒక్కో దాంట్లో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఇందుకు అర్హులైన విద్యార్థులందరూ దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

పాలీసెట్ -2023 పరీక్షకు ఎస్వీ జూనియర్ కాలేజ్ సిద్ధం



నవతెలంగాణ-సంగారెడ్డి

పాలీసెట్ 2023 పరీక్షకు ఎస్వీ జూనియర్ కాలేజ్ సిద్ధంగా ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కళాశాలలో 600 మంది విద్యార్థులకు పరీక్ష రాసేందుకు ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి రానివ్వబోమన్నారు. ఈ సందర్భంగా పాలీసెట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

కృష్ణాపూర్ గ్రామంలో కంటివెలుగు ప్రారంభం

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని జెడ్పీటీసీ నరసింహారెడ్డి, ఆత్మ చైర్మెన్ రామ్‌సింగ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్ష నిర్వహించే విధానాన్ని పరిశీలించి.. మొదట కంటి పరీక్షలు చేయించుకున్నారు. తర్వాత కంటి పరీక్షలు నిర్వహించిన వారికి కండ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోనూ సంపూర్ణ అంధత్వ నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ శిబిరంలో ఉచితంగ పరీక్షలు చేయడమే కాకుండా.. కండ్లద్దాలను కూడా అందజేస్తారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, ఎంపీటీసీ గుండమ్మ అంజ య్య సాగర్, మండల కో ఆప్షన్ సభ్యులు గని, ఎంపీపీ తనయులు జలంధర్, మండల వైద్యాధికారులు స్టాలిన్ జోన, అనిల్ రెడ్డి, క్యాంపు మెడికల్ ఆఫీసర్ పవన్‌కళ్యాణ్, సిహెచ్‌ఓ ఏక్నాథం, హెల్త్‌సూపర్వైజర్ మాణిక్యం, ఆర్థమాట్రిస్ట్ గీత, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రేపు(గురువారం) జరిగే కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సదస్సులో తీసుకున్న నిర్ణయాల అమలులో భాగంగా రేపు ఉదయం 10 గంటలకు సంగారెడ్డిలోని శ్రీ తేజ జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారన్నారు. కేజీబీవీ, యూఆర్ఎస్‌లో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌సికి అనుగుణంగా పే స్కేల్ వర్తింపజేసి, అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్, అన్యువల్ గ్రేడ్ ఇంక్రిమె ంట్స్ ఇవ్వాలని, తదితర డిమాండ్స్ పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. కాబట్టి పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, ఎం. సువర్ణ, కోశాధి కారి పి. శ్రీనివాసరావు, ఎస్‌ఓలు కవిత, దీపిక, మీరాబాయి, ఇందిరా తదితరులున్నారు.

వెండికోల్‌లో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని వెండికోల్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పల్లవి జయరాం రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ.. ఈ శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుండా.. అవసరమున్నవారికి ఉచితంగా కండ్లద్దాలు కూడా అందజేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓబీసీ సాధన కోసం జూన్ 4న చేపట్టనున్న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ పిలుపునిచ్చారు. ఊరూరా ప్రచార నిమిత్తం సంగారెడ్డి మండలంలోని చింతలపల్లి, కల్పగూర్ గ్రామాలలో లింగాయత్ బంధువులను కలిసి గోడపత్రిక కరపత్రాలు, వాహన స్టిక్కర్లను అందించారు. ప్రతీ లింగాయత్ బంధువులు తప్పకుండా హైదరాబాదులో జరిగే ఓబీసీ బహిరంగ సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, గౌరప్ప, గౌలేశ్వర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



నగరంలోని నాగోల్‌లో రేపు(గురువారం) జరిగే బీసీ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇస్నాపూర్‌లో గల తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ.. ఎన్నికల్లో కేసీఆర్ బీసీలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చకుండా మళ్లి ఎన్నికల సమయం రావడంతో మరోసారి బీసీలను మోసం చేసే ప్రయత్నంలో చేస్తున్న కుట్రను యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలియ జేయాలన్నారు. బీసీ సమ్మేళనానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ తరుణ్ చుగ్, ఓబీసీ మోర్చా జాతీ య అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, తెలంగాణ ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలె భాస్క ర్ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధుకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు జోగు ధన్ రాజ్, యస్.ఆర్.కే యువసేన సభ్యులు శకీల్, రాము,ఫరాజ్,నవీన్, రాకేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్‌ను సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-జిన్నారం

గర్భిణీ స్త్రీలు న్యూట్రషన్ కిట్స్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ గాయత్రి దేవి తెలిపారు. మండల కేంద్రమైన జిన్నారంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు 16వ వారం నుండి 27వ వారం వరకు న్యూట్రి కిట్స్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రధానంగా పిసి అనిమీయాతో గర్భస్థ శిశువులకు ఆరో, 7వ నెలలో ఇబ్బందులను దూరం చేసి.. సమగ్ర స్థాయిలో సమకూర్చేందుకు న్యూట్రి కిడ్స్ ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇందుకుగాను గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు తగిన విధంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి తగిన సూచనలు సలహాలు తీసుకోవాలన్నారు. ఈ పథకం ఈ నెల మూడో వారం నుండి సంగారెడ్డి జిల్లాలో అమలవుతుందన్నారు. న్యూట్రికిట్స్ వినియోగానికి సంబంధించి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సంబంధించి మూడవ దఫా నాలుగో దఫా వైద్య పరీక్షల సందర్భంగా 28వ వారం నుండి 34 వారం వరకు పెద్ద ఆసుపత్రులైన వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ప్రత్యేకమైన చెకప్, ఇతరత్రా సదుపాయాలు సౌకర్యాలను, న్యూట్రికిట్స్ ను ప్రభుత్వం కల్పిస్తున్న ఒదున పూర్తిస్థాయిలో వాటిని గర్భిణీ స్త్రీలు ఉపయోగించుకోవాలని చేశారు. ట్రాన్స్పోర్టేషన్, చికిత్స, మందులు పూర్తిగా ఉచితంగానే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన ప్రసూతి సదుపాయం సౌకర్యాలను గురించి ఎప్పటికప్పుడు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పూర్తిస్థాయిలో లోతైన అవగాహన కల్పించాలని కోరారు.

ఇంటి అద్దె స్లాబ్‌రేట్ల గ్రామాల జాబితా జారీ చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉద్యోగులకు ఇచ్చే ఇంటి అద్దె కేటగిరీల వారీగా ప్రకటించిన గ్రామాల జాబితాను వెంటనే జారీ చేయాలని జిల్లా పరిపాలనాధికారి శరత్‌కుమార్‌కు తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ.. ఉద్యోగులకు వేతన సవరణ జరిగినప్పుడు జిల్లాలోని వివిధ ఉపకోశాధికారి పరిధి మండలాల్లో 13 శాతం ఇంటి అద్దెతో ఏయే గ్రామాలు 2వ కేటగిరిలో.. 11శాతంతో 3వ కేటగిరిలో యేయే గ్రామాలు ఉంటాయో ప్రకటిస్తూ జాబితా జారీ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే సదాశివపేట ఉపకోశాధికారి పరిధిలోని కొండాపూర్, సదాశివపేట మండలాల్లోని కొన్ని గ్రామాలు 13 శాతం, మరికొన్ని గ్రామాలు 11 శాతం గల ఇంటి అద్దె కేటగిరీల్లోకి వచ్చాయన్నారు. 13 శాతం ఇంటి అద్దె అర్హత గల గ్రామాల విషయంలో కలెక్టర్ జారీ చేసిన జాబితా లేకుండా ఉద్యోగులకు 13 శాతం ఇంటి అద్దె మంజూరు చేయొద్దని ఆడిట్ వారు అభ్యంతరం తెలిపారన్నారు. ఫలితంగా ఇప్పటి వరకు 13 శాతం ఇంటి అద్దె పొందుతున్న వారు అద్దెను కోల్పోవాల్సి వస్తుందన్నారు. కావునా సదాశివపేట ఉపకోశాధికారి పరిధిలోని కొండాపూర్ మరియు సదాశివపేట మండలాల్లోని 11 శాతం మరియు 13 శాతం ఇంటి అద్దె అర్హత గల గ్రామాల జాబితాను జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, మర్పల్లి లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్, నాసర్ పటేల్, జిల్లా కార్యదర్శులు అశోక్ కుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



నవతెలంగాణ-పటాన్‌చెరు

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటుచేసిన మండల, డివిజన్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం క్రీడా రంగానికి ప్రభుత్వం తగు ప్రాధాన్యత అందించడంతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు వెన్నంటి నిలుస్తోందన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, విద్యార్థులకు యువతకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా కృషి చేస్తున్నామన్నారు. మండల స్థాయిలో రాణించిన వారిని జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసే అవకాశం ఉండడంతో తమ ప్రతిభను చాటేందుకు యువతకు మంచి అవకాశమన్నారు.ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడాకారుల కోసం మూడు మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామన్నారు. ఏడు కోట్ల రూపాయలతో పటాన్ చెరు పట్టణంలో నిర్మించిన మైత్రి మైదానం జిల్లా రాష్ట్రస్థాయి క్రీడలకు వేదికగా నిలుస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్ చెరు జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో బన్సీలాల్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ బాలయ్య, ఎంఈఓ రాథోడ్, సిఐ వేణు గోపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-జోగిపేట



గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి అన్నారు. ఆందోల్ మండల స్థాయి సీఎం కప్ పోటీలను స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ఆవరణలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు జరుగుతున్నాయని, గ్రామాల్లోని యువకుల్లో తమ తమ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహన్నిస్తుందన్నారు. జోగుపేట నుంచి జాతీయస్థాయి పోటీలకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయని, వారందరికీ తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను యువత సద్విని యోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజాప్రతి నిధులు క్రీడా పోటీలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్స హించాలన్నారు. క్రీడల్లో గెలుస్తామన్న ధీమాతో ఆడాలని ఆయన సూచించారు. ఎండలు ఎక్కువగా కొడుతున్న సంద ర్భంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీడీవో సత్యానా రాయణ, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగా గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, నాయకులు వెంకటేశం, శంకర్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరు సమావేశం ఏర్పాటు చేసి.. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్ మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే.. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలలు ఇంటింటా ప్రచారం చేస్తున్నాయన్నారు. తమ కళాశాలల్లో అనేక సౌకర్యాలు ఉన్నాయని చెప్తూ అడ్మిషన్‌తో పాటు వివిధ రాయితీలు ఇస్తామని విద్యార్థిలను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. హంగు ఆర్భాటాల ప్రచారాలతో బ్యానర్లు వేస్తుండడంతో.. ఏ కళాశాలలో చేర్పించాలో తల్లిదండ్రులు అర్థంకాక ఉక్కిరి బిక్కిరవుతున్నారన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తూ.. రాయితీలు ఇస్తామంటూ మోసం చేస్తున్న కళాశాల యజ మాన్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ ఉన్నారు.

మాధవానికుంటలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని మాధవానికుంటలో మంగళ వారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. మాధవానికుంటలో మంగళవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం నీటిపై తేలియాడడం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుని వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటుందని.. శరీరం పై తెల్ల రంగు హాఫ్ బనియన్, నల్లపు ప్యాంటు, మెడలో ఎర్ర రంగు తాడు, ఎడుమ కాలికి నలుపు రంగు దారం ధరించి ఉన్నాడన్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే 8712656729 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డెంగ్యూ నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి
- జెండా ఊపి ర్యాలీ ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. డెంగ్యూ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై జిల్లా ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొని జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ..ముఖ్యంగా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండి నీరు నిలువ ఉండడంతో దోమలు వృద్ధి.. చెంది డెంగ్యూ వ్యాధి ప్రభలుతుందన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి డెంగ్యూ వ్యాధిని అరకట్ట వచ్చన్నారు. ఇరుగుపొరుగు శుభ్రంగా ఉంటే ఊరంతా శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. గాయత్రి దేవి మాట్లాడుతూ.. గత సంవత్సరం 301 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని ప్రస్తుతం ఎటువంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదన్నారు. వచ్చే వర్షాకాలం డెంగ్యూ వ్యాధి ప్రబలే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రణాళిక బద్ధంగా నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పూల కుండీలు, పాత టైర్లు, కూరలు, వాడి పారేసిన కొబ్బరి బోండాలు, పగిలిపోయిన కుండలు మొదలగు వాటిల్లో, ఇంటి పరిసరాల ప్రాంతాల్లో నీరు నిలువ ఉంచుకోకుండా వారానికి ఒక్కసారైనా శుభ్రం చేసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. భాస్కర్, మధులత డాక్టర్ శశికర్, శ్రీరాం సుధాకర్, ఉమాకాంత్, మల్లికార్జున్, సాయి ప్రసాద్, అశోక్, కమల్, ఉస్మాన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు.. స్నేహానికి ప్రతీకలు



నవతెలంగాణ-జిన్నారం

క్రీడలు స్నేహానికి ప్రతీకలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక గిరిజన గురుకుల బాలుర పాఠశాల ప్రాంగణం మైదానంలో సీఎం క్రీడా పోటీలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ క్రీడలు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నాయన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఉత్సాహభరితంగా క్రీడలు కొనసాడం ఆనందంగా ఉందన్నారు. మానసిక ఉల్లాసానికి దేహదారుడ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయి అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పలు వురు ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే వెంటబెట్టుకుని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వాలీబాల్ సర్వీస్‌తో మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కరచాలనం చేస్తూ వారిని అభినందించారు.

క్రీడాజ్యోతి, హెడ్ ఫ్లాగ్ ఎక్కడ?

జిన్నారంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించేందుకు వచ్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ పీఈటిలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడజ్యోతి, హెడ్ ఫ్లాగ్ ఎక్కడ అంటూ అరా తీశారు. వారం రోజుల నుంచి సీఎం కప్ క్రీడల ప్రారంభ అంశాలపై ఎప్పటికప్పుడు అధికార బృందాలతో సమా వేశాలు నిర్వహిస్తూ సూచనలు జారీ చేసినప్పటికీ క్రీడాజ్యోతి లాంటి అంశాలు ఎందుకు కనిపించడం లేదన్నారు. ముందు ముందు ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జిల్లా ఏడి విజయ, ఎంపీడీవో రాములు, తాసిల్దార్ దశరత్ సింగ్ రాథోడ్, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, జిన్నారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నీలం సంజీవ, జిన్నారం మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలకు మహర్దశ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఇస్నాపూర్‌లో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రూ.కోట్లతో సీసీరోడ్ల నిర్మాణం



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వాన.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సీఎస్ఆర్ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇస్నాపూర్ గ్రామం రోజురోజుకీ శరవేగంగా విస్తరిస్తున్నదని, ఇందుకు అనుగుణంగా ఏర్పడుతున్న నూతన కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేసి పచ్చదనం పెంపొందించడంతోపాటు అభివృద్ధిలో ప్రతి ఒకరిని భాగస్వాములను చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

30వ రోజుకు వీవోఏల నిరవధిక సమ్మె





నవతెలంగాణ-జోగిపేట

సమస్యల పరిష్కారానికి వీవోఏలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారానికి 30వ రోజుకు చేరుకున్నది. ప్రభు త్వం నుంచి ఎలాంటి స్పందన లేనప్పటికీ.. సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ సమ్మెను విరమించబోమని వీవోఏలు స్పష్టం చేస్తున్నారు.

అందోల్ మండలంలో నిరసన చేపడుతున్న వీవోఏలు మాట్లాడుతూ.. గత నెలరోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్న గ్రామ సంఘం సహాయకులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండలాధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి విజయ, వీఓఏ లు స్వప్న, సునీత, పోచయ్య కవిత, అబ్దుల్, ఫహీం, లాయక్ అలీ, అశోక్, చంద్రిక, సువర్ణ, లక్ష్మి, బి అశోక్, వీరవ ఎని, బాలయ్య, లక్ష్మణ్, వాసవి, గోపాల్, భాగయ్య అర్షియ, రేణుక మానస అనిత అఫ్సర్, సంజీవ్ సుప్రియ పాల్గొన్నారు.

సంగారెడ్డి : ఐకెపి వీవోఏల నిరవధిక సమ్మెకు బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే మంగళశారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 రోజుల నుంచి వీవోఏలు సమ్మె చేస్తున్నా.. కేసీఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి.. కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తులను ఇబ్బంది పెడుతున్న కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సురేందర్, మండలాధ్యక్షుడు పాపయ్య, కంది మండల ప్రధాన కార్యదర్శి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న వీవోఏలు మాట్లాడుతూ.. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా.. సంబంధిత అధికారులు ఒక్కరు కూడా స్పందించకపోవడం దుర దృష్టకరమన్నారు. సమస్యలు పరిష్కరించాల్సింది పోయి.. ఐకెపి ఏపీఎం, సీసీలు వెంటనే విధుల్లో చేరాలని తమపై ఒత్తిడి తేవడం సరికాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇకనుంచి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో వీవోఏలు ఏకమై సెక్రటేరి యట్‌ను ముట్టడించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.



ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తహసీల్దార్

నవతెలంగాణ-న్యాల్‌కల్




మండల నూతన డిప్యూటీ తహసిల్దార్‌గా మునిరోద్దీన్ మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ ఇటీవలే బదిలీపై వెళ్లగా.. ఆర్డీఓ కార్యాలయం నుంచి బదిలీపై మునిరోద్దీన్ ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలన్నారు.

LOST OF DOCUMENT

I, SYED HAMID ALI S/O SYED AMJAD ALI, would like to inform the General Public that I have lost my Original Sale Deed document **No.11195/2017,plot no.12, survey no 549,** situated at muthangi village, Patancheru mandal, Sanga reddy district, under Gram Panchayath Muthangi, sub Registration Sangareddy dist Registration district Sangareddy while travelling from Niloufer Hotel Road, Redhills. If found, kindly contact me at: 9703271222.

నవతెలంగాణ
మెదక్
బుధవారం 17 మే 2023



కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు



అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-రేగోడు : పార్టీ కార్యకర్తలు పార్టీకి పట్టుకొమ్మలని ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం రేగోడులో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని కార్యకర్తలు లేకుండా ఎవరూ ముందుకు పోలేరన్నారు. తతను ఎమ్మెల్యేగా చేసింది కార్యకర్తలేనని మీతోనే నేనంటూ ఆయన తెలిపారు. అంతకముందు బసవేశ్వర విగ్రహానికి, గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పూలమాల వేశారు. అనంతరం మండల పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు గజమాలతో స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో రేగోడు సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు, రేగోడు బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్, మర్పల్లి సర్పంచ్ సిద్దారెడ్డి, మాజీ కోఆప్షన్ మోహిజొద్దీన్, నాయకులు గుర్నాథ్ రెడ్డి, నాగయ్య స్వామి, కృష్ణమూర్తి యాదవ్, గోపాలకృష్ణ, సురేందర్, వినోద్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు నిధుల మంజూరు



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణం 15వ వార్డులో రెడ్డి కమ్యూనిటీ హాల్‌కు రూ10 లక్షలు సిడిపి నిధులు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్సీ కి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, 15వ వార్డు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ పట్టణంలోని నవాబుపేట వీధి 15వ వార్డులో రెడ్డి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం తన నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సిడిపి) నుంచి రూ.10 లక్షలను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మంజూరు చేశారు. ఈ నిధుల మంజూరుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను సంబంధిత వార్డు రెడ్డి సంఘం నాయకులకు ఎమ్మెల్సీ అందించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం నాయకులు ఎమ్మెల్సీని సన్మానించి, తమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, రెడ్డి సంఘం నాయకులు రెడ్డిమల్లి సిద్ది రెడ్డి సంజీవరెడ్డి, లచ్చిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి కిషన్ రెడ్డి, సందీప్ రెడ్డి, పట్టణ ప్రముఖులు విట్టల్ గౌడ్, పెరికె కిషన్, కుమ్మరి గోపాల్‌లు ఉన్నారు.

గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడం అభినందనీయం



నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామాల అభివృద్ధికి పాటు పడడంతో గ్రామాలలో మౌళిక సదుపాయాలను కల్పించడంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం పోతారం గ్రామంలో సినీ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ గ్రామానికి శవాన్ని భద్రపరిచేందుకు ఉపయోగించే ఫ్రీజర్ బాక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. అలాగే పోతారం గ్రామంలో గ్రామ సర్పంచ్ బడికోలు మాదవరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పుట్ట వీరేశ్, వార్డు సభ్యుల ప్రోత్సాహంతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు వెలుతున్నట్టు పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఉత్సాహం ప్రతి ఒక్కరిలో ఉండాలని పేర్కొన్నారు. మారుమూల గ్రామమైనప్పటికి పాలక వర్గం ఇతర సంస్థల ద్వార అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుండడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పంజా భిక్షపతి, ఎంపీవో లక్ష్మీనర్సింలు, కార్యదర్శి రజితలతో పాటు గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చెందిన ఘటన పులిగుట్ట తండాలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. చేగుంట ఎస్ఐ ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట ఉమ్మడి మండలం చెట్ల తిమ్మాయిపల్లి పరిధిలోని పులిగుట్ట తండాకు చెందిన కారంటోడు సీతారాం (48) ఇటీవల మద్యానికి బానిసైనాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఆదివారం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. సాయంత్రం 6 గంటలకు పులిగుట్ట తండకు చెందిన చందర్ వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి సీతారాం చనిపోయాడని తెలుపగా, కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రకాష్ గౌడ్ కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు పాపలు, ఒక కుమారుడు ఉన్నారు.

అర్ధరాత్రి చిరుత పులి హల్చల్



పశువులపై దాడి, లేగదూడ మెడను కొరికి చంపిన చిరుత

నవతెలంగాణ-వెల్దుర్తి : మండల పరిధిలో శంషా రెడ్డిపల్లి తండాలో అర్ధరాత్రి చిరుతపులి హల్చల్ చేసిందని తండా చెందిన కాంట్రోత్ కిషన్ మంగళవారం తెలిపారు. రోజువారి లాగే వ్యవసాయ పొలం వద్ద పశువులను కట్టేసి ఇంటికి వచ్చామన్నారు. అర్ధరాత్రి పశువులు అరవడంతో ఒక్కసారి తాండవాసులు అందరూ కలిసి కర్రలతో పశువుల వద్దకు వెళ్లగా అక్కడ ఒక గేదెను గాయపరచి అందులో నుంచి చిరుత పులి బయటకు వచ్చి అడవి ప్రాంతంలోనికి పారిపోయినట్లు రైతులు తెలిపారు. పశువుల పాకలో కట్టేసి ఉన్న మరొక లేగ దూడను చిరుతపులి చంపేసింది. మెడ పట్టుకొని అల్లంత దూరం ఈడ్చుకుంటూ వెళ్ళిందన్నారు. ఇది చూసిన తండా ప్రజలు చిరుతపులితో తమకు ప్రాణభయం ఉందని, వెంటనే అధికారులు స్పందించి చిరుత పులిని బంధించాలని రైతులు కోరుతున్నారు.

మృతుల కుటుంబాలను ఓదార్చిన ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్



నవతెలంగాణ-నార్సింగి

8వ తేదిన బైకును లారీ ఢీకొన్న ఘటనలో నార్సింగి మండల కేంద్రానికి చెందిన ఎండి గౌస్ కుమారుడు ఎండి రియాన్ మృతి చెందాడు. సోమవారం నార్సింగి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగోజిగారి శ్రీపతిరావు భార్య మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ నార్సింగి చేరుకొని, ఎండి గౌస్, శ్రీపతి రావులను వాళ్ల ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్సీతో పాటు నార్సింగి గ్రామ సర్పంచ్ ఏర్రం అశోక్ గుప్తా, నార్సింగి జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి చాంద్ ఖురేషి, కమిటీ సెక్రటరీ రబ్బాని, వార్డు మెంబర్లు జమీర్, గణేష్, సీనియర్ నాయకులు చలపతి, మల్లేష్ గౌడ్, మాజీ టెలికాం బోర్డ్ సభ్యుడు రాజేష్, మైనారిటీ నాయకులు జాకీర్, అక్బర్, ఎస్దాని, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ, ముఖ్యనాయకుల సమావేశం గుండు సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వైఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. జిల్లా పద్మశాలి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీలో ఒక్కడిగా మీతో ఒకడిగా ఎల్లవేళల అందుబాటులో ఉంటానన్నారు. పద్మశాలి సంఘానికి తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సమన్వయ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గందెమల్లె రాజు, సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు తోటి భగవాన్దాస్ , కార్యదర్శి విశ్వనాథం, కోశాధికారి గుజ్జరి రుక్కయ్య, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు శ్రీరామ్ వెంకట్, కార్యదర్శి దంద్య నాగరాజు, కోశాధికారి భోగ సత్యనారాయణ ,మహిళా అధ్యక్షురాలు గుజ్జరి శారద,పట్టణ మహిళా అధ్యక్షులు పాలడుగు భారతి,పట్టణ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మెటీరియల్ అందిస్తా

మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్త.



నవ తెలంగాణ-నర్సాపూర్

గిరిజన తండాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్ గుప్త అన్నారు. మండలంలోని బిక్యతండాలో దాతల సహకారంతో నిర్మిస్తున్న జగదాంబ సేవా లాల్ ఆలయ నిర్మాణ పనులు అర్ధాంతంగా నిలిచిపోయిన విషయం తండా వాసులు నవీన్ గుప్త దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన మాజీ సర్పంచ్ ప్రవంతి నవీన్ గుప్త ఒక లక్ష రూపాయలు విలువ గల ఇటుక, సిమెంట్‌ను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ గిరిజన తండాలలో ఆలయాల నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. నూతన ఆలయాల నిర్మాణానికి సహాయ, సహకారాలను కూడ అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొడగంచి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ బిస్కుందు అంజయ్య, కొడకంచి రవీందర్ గౌడ్, వారాల గణేష్, దేవన బోయిన కృష్ణ,వజ్జే నాగేష్, కాముని నాగేష్, కొడకంచిగణేష్ గౌడ్ , ఈసారపు శ్రీనివాస్ గౌడ్ గౌడ్, ఇసుగారి అరుణ్, ముద్దుగల ముత్యాలు, కర్రె భాస్కర్ ముద్దగలరవితేజ,తండా డవాసులు,బిక్య తండా ఉపసర్పంచ్ కిషన్ నాయక్, రాంజీ నాయక్, సక్రు నాయక్,బద్దు నాయక్, సురేష్ నాయక్, లాలూ నాయక్, రమేష్ నాయక్, మోహన్ నాయక్,బబ్లు నాయక్, తాండవాసులు పాల్గొన్నారు.

కాయ్ రాజా కాయ్...

- ఐపీఎల్ మాయాజాలంలో బలి అవుతున్న యువకులు
- బాల్ టు బాల్.. పాపన్నపేటలో హై లెవల్ క్రికెట్ బెట్టింగ్..!!

పల్లెలకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రతి వేసవి కాలంలో ఐపిఎల్ సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కడ చూసినా నలుగురు యువకులు కలిస్తే అదే చర్చ అదే రచ్చ. మార్చి 31న ప్రారంభమైన ఈ క్రికెట్ వేడుక మ్యాచ్‌లపై ప్రజలకు ఉన్న క్రేజీని సొమ్ము చేసుకునేందుకు చాలా మంది బెట్టింగ్ నిర్వాహకులు ఉత్సాహంగా ఉంటారు. దీంతో ఎక్కడ చూసినా బెట్టింగ్ రాయుళ్ల హవా నడుస్తోంది.. ఈ మాయలో పడి కొందరు డబ్బులు కూడబెట్టుకునే ప్రయత్నాలు చేస్తుంటే, అదే మాయలో పడి మరికొందరు సర్వం కోల్పోతున్నారు. ఒకప్పుడు సంపన్నులకు, పట్టణాలకే పరిమితమైన క్రికెట్ బెట్టింగ్‌లు ఇప్పుడు అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా పల్లెలను కూడా పట్టిపీడిస్తుంది. ఈ మాయలో పడి బానిసలైన యువత, ప్రజలు క్రికెట్‌పై ఉన్న మోజుతో బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి అప్పుల పాలై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కోకొల్లలు. ఇందులో చాలామంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు బెట్టింగ్ కడుతున్నారు. కొందరు సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేసి బెట్టింగ్ కడుతుంటే కొంతమంది బాల్ టూ బాల్‌ని టాస్కులను ఛాలెంజ్‌గా తీసుకొని కడుతున్నారు. ఇందులో చాలామంది బాధితులు లక్షలాది రూపాయలు పోయి వీధిన పడుతున్నారు. ఈ మాయలో పడి యువత ఉన్నది కాస్తా ఊడగొట్టుకుంటున్నారు. కొందరు మాత్రం పోయిన చోట వెతుక్కోవాలని అప్పులు చేసి మరి బెట్టింగ్‌లో పెడుతూ మరింత అప్పుల ఊభిలో కూరుకుపోతున్నారు. అయినా కూడా బెట్టింగ్ కట్టడం ఆగకపోగా, డబ్బులు వస్తాయనే ఆశతో మళ్లీ బెట్టింగ్‌లోకి దిగి తీవ్రంగా నష్టపోతున్నారు.

గత ఐపిఎల్ సీజన్లలో ఎన్నో కుటుంబాలు ఈ సరదాకు నష్టపోగా నేటికి పాపన్నపేట, నార్సింగి, చుట్టుపక్క గ్రామాలలో ఈ బెట్టింగ్ మే 28కి ముగియనుండడంతో ఇంకా జోరుగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి అయినా స్థానిక పోలీసులు మాత్రం ఏమాత్రం కన్నెత్తి చూడకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. బెట్టింగ్‌రాయులు కూడా ఇదే అదునుగా భావిస్తూ గ్రామంలో దాదాపు రూ.1000 నుంచి మొదలై లక్షల్లో బెట్టింగ్ జరుగుతున్నట్లు గుసగుసలు వినవస్తున్నాయి. ఈ ఐపిఎల్ ముగిసే వరకు ఎన్ని కుటుంబాలు ఈ మాయకు బలవుతారోనని పలువురు ఆవేదన కూడా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా నిఘా విభాగాలు, స్థానిక పాపన్నపేట పోలీసులు ఈ దందాపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

సూపరింటెండెంట్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం



ఆర్థోపెడిక్ వైద్యుడు జగదీష్ మెమోపై ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం

నవ తెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యుడు జగదీష్‌పై ఫిర్యాదు వచ్చిన వెంటనే సెలవుపై వెళ్లాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు ఇవ్వడంపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అభ్యంతర వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సూపరింటెండెంట్‌కు నచ్చకపోతే సెలవుపై వెళ్లాలంటూ మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న వైద్యుడు జగదీష్‌ను యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆర్థోపెడిక్ వైద్యుడు జగదీష్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, అక్కడే ఉన్న సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌ను విచారణ చేపట్టి మెమో ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కానీ మెమోతో సరిపెట్టకుండా ఆసుపత్రి సూపరింటెండెంట్ అత్యుత్సాహంతో ఏకంగా దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్ళాలని హుకుం జారీ చేశారు. దీంతో చేసేది లేక సదరు వైద్యుడు జగదీష్ సెలవుపై వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక అధికార పార్టీ కౌన్సిలర్లు వైద్యుడు జగదీశ్ చేస్తున్న సేవలను మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సదరు వైద్యుడు విధుల్లో చేరిన తర్వాత దాదాపు 500 సర్జరీలు చేసినట్లు వివరించారు. 93 ఏళ్ల డయాలసిస్ పేషెంట్‌కు సైతం సర్జరీ చేశారని, ప్రజలకు సేవ చేయాలన్న మంచి దృక్పథంతో ఉన్న వైద్యుడిని ఇక్కడి నుంచి పంపించేందుకు కుట్ర జరుగుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఎక్కడైనా పేషెంట్లు ఫిర్యాదు చేస్తే స్పందించాల్సిన అధికారులు ప్రజాప్రతినిధుల ఫిర్యాదుతో తక్షణమే స్పందించి వెళ్లి పొమ్మనేంత వరకు వచ్చిందంటే డాక్టర్ జగదీష్ వల్ల ఎవరికో నష్టం కలుగుతుంది కాబట్టి ఫిర్యాదు చేసినట్లు అర్థమవుతుందని కౌన్సిలర్లు ఆరోపించారు.

గతంలో పేషెంట్లు ఆందోళన చేసినా స్పందించలేదు

ఆసుపత్రిలో గతంలో గర్భిణీలు స్కానింగ్ చేసే వైద్యుడు రావడంలేదని ఆసుపత్రిలో బయట నుంచి ఆందోళన చేసినా స్పందించని సూపరింటెండెంట్ ప్రస్తుతం ఉన్న ఆర్థోపెడిక్ వైద్యుడు సెలవుపై వెళ్తే సర్జరీ చేసేవారు ఉండరని, ఏదైనా ప్రమాదం జరిగితే ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఇంతకు ముందు ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందించని ఆయన ప్రతిపక్ష నాయకుడు ఫిర్యాదు చేస్తే స్పందించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జగదీష్‌ని కొనసాగించాలి : ఎమ్మెల్యే

వైద్యుడు జగదీష్‌పై ఇప్పటి వరకు పేషెంట్ల నుంచి రాలేవని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ప్రజాప్రతినిధులు చేసే ఫిర్యాదులపై విచారణ జరగకుండా సెలవు వెళ్లాలని ఎలా ఆదేశిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు నచ్చకుంటే సెలవుపై వెళ్లాలని చెబుతావా అంటూ సూపరింటెండెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేస్తే చర్యలు తీసుకోవాలని, మంచి పనులు చేస్తున్న వారిపై కాదన్నారు.

రేషన్ బియ్యం సరఫరా చేయాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-నార్సింగి

పేద ప్రజల ఆకలి తీర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆహార భద్రత పథకం కొన్ని నెలల నుంచి సక్రమంగా నిర్వహణ జరగడం లేదు. మొదటివారం నుండి సరఫరా కావాల్సిన బియ్యం సగం నెల గడిచినా రేషన్ దుకాణాలను చేరుకోలేకపోవడమే ఇందుకు నిదర్శనం. నార్సింగి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు రేషన్ బియ్యం సరఫరా గురించి తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఆకలి తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. గత కొన్ని నెలలుగా పురుగుల పట్టిన, తుట్టలు కట్టిన బియ్యం సరఫరా జరుగుతుందని, ఈ నెలలో ఇప్పటివరకు ఇంకా రేషన్ దుకాణాలకు బియ్యం చేర్చలేకపోయారని, ఇలాగైతే పేదలు ఏం తిని బతకాలని వాపోయారు. ప్రభుత్వ పథకాలు పేరుకు మాత్రమే మిగిలాయన్నారు. నిర్వహణ మాత్రం శూన్యమని, ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరచి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో నడవాలన్నారు. బియ్యం సరఫరా కానీ విషయంపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశామని, తహసీల్దార్ కూడా సమస్యను వెంటనే పరిష్కరించి బియ్యం త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షునితో పాటు డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మైనారిటీ నాయకులు ఎంఎ రఫీఖ్, ఖుర్షీద్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం



జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలోని నిరుపేద ప్రజలు కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఇలాంటి కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతశేఖర్‌గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎవరైనా కంటి సమస్యలతో బాధపడవద్దని కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకుని ఉచితంగా అద్దాలను పొంది సమస్యల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వార అవసరమైన వారికి ఉచితంగానే ప్రభుత్వం నుంచి శస్త్ర చికిత్సలు చేయిస్తుందని ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలు కంటి సమస్యలపై అశ్రద్ధ చేస్తారని దాంతో సమస్యలు అధికమవుతాయని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలలోనే ఇంటి వద్దకు వచ్చి వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, సత్యనారాయణ, రాంరెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం



టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్

నవ తెలంగాణ-నర్సాపూర్

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోగా రైతులు నష్టాల పాలై రోడ్డున పడ్డారన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించారు తప్ప ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. అధికారుల పర్యవేక్షణ కరువైందని రైతులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుత సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. రైతుల వద్ద ఒక్కో ధాన్యం బస్తాపై రూ.8లు అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. లారీల కొరత వల్ల కేంద్రాల వద్ద ధాన్యం బస్తాలు కుప్పలు కుప్పలుగా నిల్వ ఉన్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు సురేష్ నాయక్, అశోక్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హజ్మత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ కుమార్ ,నాయకులు శివప్రసాద్ గౌడ్, రామా గౌడ్, రషీద్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం



నవ తెలంగాణ-నర్సాపూర్ : మనోహరాబాద్ మండలంలోని గౌతోజీగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణానికి జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మహేష్ గుప్త మాట్లాడుతూ గ్రామాలలో నిర్మిస్తున్న ఆలయాలకు తనవంతు విరాళాలను అందజేస్తున్నానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గౌతోజీగూడ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, మాజీ ఉపసర్పంచ్ నర్సిములు, వెంకటేష్, శివ్వంపేట మండల యువత విభాగం ఉపాధ్యక్షులు షేక్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని నేడు భారీ ర్యాలీ





నవతెలంగాణ-నార్సింగి

రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు దీక్షలు నిరసన కార్యక్రమాలు ఉధృతం అవుతున్నాయి. ఇప్పటికే రిలే నిరాహార దీక్షలు, బైకు ర్యాలీలు, బందులను నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పిలుపుమేరకు రామాయంపేటలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. నార్సింగి మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీసీ నాయకుడు యాదగిరి యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కేశవులు మాట్లాడుతూ రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వాలు పది సంవత్సరాల నుంచి హామీలే ఇస్తున్నారని, నేటి వరకు నెరవేర్చలేదన్నారు. డివిజన్ ఏర్పాటు కాకపోవడం వలన చాలా కోల్పోతున్నామన్నారు. కనీసం ఒక డిగ్రీ కళాశాల కూడా రాలేదన్నారు. ఇన్ని దీక్షలు నిరసన కార్యక్రమాలు చేస్తున్నా కానీ ప్రభుత్వం తరఫున డివిజన్ ఏర్పాటు దిశగా అడుగులు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవ చూపి ప్రజల విన్నపం మేరకు రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకుడు, మండల అధ్యక్షుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడితో పాటు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు స్వామి బాచి, మైనారిటీ నాయకులు ఎంఎ రఫీఖ్, ఖుర్షద్ ఎస్టీ సెల్ శంకర్ నాయక్, రవి, రమేష్, కిషన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

రామాయంపేట రెవిన్యూ డివిజన్ సాధన కొరకై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదిన నిర్వహించే భారీ ర్యాలీ, వంట వార్పు కార్యక్రమానికి మండలంలోని 14 గ్రామ పంచాయతీల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కన్నగారి లింగం గౌడ్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామయంపేట ఉమ్మడి మండలంలో జెడ్పిటిసిగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గెలిచినా, ఆమె నాలుగు దపాలుగా ఎమ్మెల్యేగా గెలుపొంది రామయంపేట మండలానికి చేసింది ఏమీ లేదన్నారు. ఉమ్మడి మండలం విడిపోయి నిజాంపేట మండలం నూతనంగా ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందుల్లో గురవుతున్నారని. రామాయంపేట రెవిన్యూ డివిజన్ ఏర్పడితే నిజాంపేట నార్సింగి శంకరంపేట్ మండలాలకు అభివృద్ధితోపాటు ప్రభుత్వ కార్యాలయాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. రెవెన్యూ డివిజన్ కై కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ర్యాలీ కార్యక్రమానికి నిజాంపేట మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, ఉపాధ్యక్షులు జిట్టి మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, కాకి రాజయ్య, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని మెదక్ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెదక్ పట్టణం, హవేళి ఘనపూర్ మండలానికి చెందిన 30 మంది లబ్దిదారులకు రూ. 30,03,480/- విలువ గల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, హవేళి ఘనపూర్ తహసీల్దార్ నవీన్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్ కుమార్, జయరాజ్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఉమర్, హవేళిఘనాపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మంగ్య, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, ప్రభు రెడ్డి, శ్రీధర్ యాదవ్, మధుసుధన్ రావు, దుర్గాప్రసాద్, మధు రంజా, ఫుల్ సింగ్, సిద్దిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక ప్రత్యేక వరం అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్‌లు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్‌లో ముఖ్య అతిథులుగా హాజరై చేగుంట, మాసాయిపేట మండలం లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, చెక్కులను తహసీల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, నష్టం వాటిల్లకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణలో ఉండాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ లబ్దిదారులకు సొంత ఇంటి స్థలం ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి రూ,3 లక్షలు ఇస్తుందని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, రాజకీయ పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో జీలుగు విత్తనాలు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని గణేష్ పల్లి ఆగ్రోస్‌లో జీలుగు విత్తనాలు 65 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మర్కుక్ మండల వ్యవసాయాధికారి డా.నాగేందర్‌రెడ్డి తెలిపారు. జీలుగు విత్తనాలు అవసరమున్న రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ తీసుకొని ఆగ్రోస్ కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలాలలో జీలుగు వేసుకోవడం వలన ,నేల భౌతిక స్థితి (నేల ఆకృతి) మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది , జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందన్నారు. ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని తెలియజేశారు. జీలుగా విత్తనాలు అవసరమున్న రైతులు ఈ నెంబర్ ०9172074607 33 రాకేష్ ను సంప్రదించాలన్నారు.

కర్ణాటక ఎన్నికలతో మోడీకి నూకలుచెల్లు



నవతెలంగాణ-మర్కుక్

కర్ణాటక ఎన్నికలతో బీజేపీ మోడీ ప్రభుత్వానికి నూకలుచెల్లాయని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో 140 స్థానాలుపైగా కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం సంతోషదాయకమన్నారు. ఎన్నికలతో మోడీకి కర్ణాటక ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధిస్తుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం జండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేసి మోడీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ జోడోయాత్ర, జైత్రయాత్ర ఈ ఘన విజయానికి నిదర్శనమని తెలుగు రాష్ట్రంలో కూడా రాహుల్ గాంధీ ఆశీర్వదిస్తున్నారన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసిన సర్పంచ్ గడ్డం ప్రసాద్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్,మర్కుక్ మాజీ ఎంపీటీసి సాయిరెడ్డి గీతా రాంరెడ్డి లు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ని బోయినిపల్లిలోని తన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో సర్పంచులు ప్రధాన భూమిక పోషించాలని మంత్రి సర్పంచ్ గడ్డం ప్రసాద్ కు సూచించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కెసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం జిడిపి లో ముందు వరుసలో ఉందని తెలిపారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

నవవధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన కుంచం పార్వతీ, రామచంద్రం కూతురు భవాని వివాహానికి పుస్తె మట్టెలు చీర సారే కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ , మమత దంపతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశోక్,పెళ్లి కూతురు భవాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రూ.30 లక్షల వ్యయంతో సీసీరోడ్ల నిర్మాణం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 11 వార్డులో "టియుఎఫ్ఐడిసి నిధులు రూ.30 లక్షల" వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు 11 వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పురపాలక మంత్రి కేటీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో దుబ్బాక మున్సిపల్ ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు.10 వ వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య,బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ 10,11 వార్డుల అధ్యక్షులు బి,రాంప్రసాద్,ఏ.రవి,బిఆర్ఎస్ నాయకులు బడుగు రాజు,సావిత్రి, షారుక్,ఏ.సిద్ధిరాములు,మున్సిపల్ ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.దిలీప్ కుమార్, వార్డు ప్రజలు ఉన్నారు.

ఆటోనగర్‌లో అన్నింటికీ రిపేర్

- రాష్ట్రానికే మోడల్‌గా సిద్దిపేట ఆటో నగర్
- మంత్రి హరీశ్ రావు ప్రత్యేక కృషితో పారిశ్రామిక పార్క్‌లో ఆటో నగర్



మెకానిక్‌ల కోసం

నవతెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రానికే మోడల్‌గా సిద్ధిపేట ఆటో నగర్ నిర్మాణం జరుగుతున్నది. మంత్రి హరీశ్ రావు ప్రత్యేక కృషితో పారిశ్రామిక పార్క్‌లో అధునాతన సౌకర్యాలతో అన్ని ఒకే చోట వాహన డేంటింగ్ నుండి పెయింటింగ్ వరకు... పంచర్ నుండి ఇంజన్ వరకు అన్ని ఇక్కడే.. చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రూ.15 కోట్లతో.. 25 ఎకరాల్లో.. 400 మందికి పైగా మెకానిక్ లకు లబ్ది చేకూరేల మందపల్లి పారిశ్రామిక పార్క్ లో ముమ్మరంగా ఆటో నగర్ పనులు సాగుతున్నాయి. సిద్ధిపేట అంటే అన్నింటిలో ఆదర్శం.. అదే తరహాలో రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా మంత్రి హరీశ్ రావు కృషి తో అన్ని ఒకే చోట వాహనాల రిపేర్లు చేసేలా ఆల్ రౌండ్ ఆటో నగర్ గా నిర్మాణం కానుంది. సిద్ధిపేట జిల్లా కేంద్రం కావడం, 10 జిల్లాల కూడలి గా సిద్ధిపేట ఉన్నది. సిద్ధిపేట నలువైపులా విస్తరిస్తోంది జనాభా పెరుగుదలతో పాటు వాహనాలు పెద్ద సంఖ్యలో పెరిగాయి. సిద్ధిపేట పట్టణంలో అనేక ఆటో మొబైల్స్, మెకానిక్ షెడ్లు వెలిశాయి. ట్రాఫిక్, కాలుష్య సమస్యలు తలెత్తుతున్నాయి. పార్కింగ్ సమస్యగా మారింది.ఈ ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని మంత్రి ఆటో నగర్ నిర్మించాలని సంకల్పించారు.సిద్ధిపేట లో ఇప్పటికే పొన్నాల వద్ద ఒక ఆటో నగర్ ఉండగా, మరో ఆటో నగర్ నిర్మించాలని భవిష్యత్ దృష్ట్యా మంత్రి ముందు చూపుతో సిద్ది పేట శివారు పారిశ్రామిక పార్క్ లో 25 ఎకరాల స్థలంలో రూ. 15 కోట్లు వెచ్చించి ఆల్ రౌండ్ ఆటో నగర్ గా ఏర్పాటు చేయనున్నారు.

> సిద్దిపేట జిల్లా కేంద్రం కావడం, రెండు జాతీయ రాహదారులు నిర్మాణం కాబోతున్నాయి. భవిష్యత్ దృష్ట్యా రాష్ట్రంలోనే మోడల్‌గా అధునాతన సౌకర్యాలతో ఆటో నగర్ ఏర్పాటు చేయబోతున్నం. మెకానిక్ ల మేలుకోసమే ఆటోనగర్ నిర్మాణం.

ఒకే చోట అన్ని సౌకర్యాలు

400 మంది పైగా ఇక్కడ మెకానిక్ షెడ్లు నిర్మించుకోడానికి త్వరలోనే ప్లాట్స్ మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరిగేలా మంత్రి ఆదేశించారు. ఆటో నగర్ లో విద్యుత్, విశాలమైన రోడ్లు, మంచి నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నారు. వాహనాల మరమ్మతు లు అన్ని ఒకే దగ్గర ఉండాలని డేంటింగ్, పెయింటింగ్, రెగ్జిన్ వర్క్స్ , ఎలెక్ట్రిక్ వర్క్స్, పంచర్, రేడియటర్ ఇలా అన్ని ఒకే చోట ఉండెల ఆల్ రౌండ్ ఆటో నగర్ గా.. అధునాతన ఆదర్శ ఆటో నగర్ గా రూపుదిద్దుకోనుంది.



హరీష్‌రావు, ఆర్థిక శాఖ మంత్రి

డెంగ్యూ నివారణ ర్యాలీ

నవతెలంగాణ-గజ్వేల్: జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శ్రీగిరిపల్లి సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాహుల్. డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి చాలా ప్రాణాంతకమైందని చిన్న దోమ పెను ప్రమాదాన్ని సృష్టిస్తుందని మనము ఎప్పుడూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి వారు సూచించారు. నీటి నిలువ గుంటలను లేకుండా చూసుకోవాలని దోమతెరలు వాడి దోమ కాటు నుండి రక్షించుకోవాలని మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చు ఇంట్లో పనికిరాని వస్తువులను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. కొబ్బరి చిప్పలు నీటి తొట్టిలను పాత టైర్లు. పాత ప్లాస్టిక్ డబ్బాలు తొలగించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో .శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్ మాట్లాడుతూ డెంగ్యూ లక్షణాలు కనబడిన వెంటనే డాక్టర్లు సంప్రదించాలని తీవ్రమైన ఒళ్ళు నొప్పులు .జ్వరము. తలనొప్పి .దద్దులు లక్షణాలు కలవారందరూ డాక్టర్లు వెంటనే సంప్రదించి చికిత్స తీసుకోవాలని లేదంటే ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లేట్లెట్ కౌంట్ పడిపోతాయని దగ్గర్లో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స తీసుకోవాలన సూచించడం జరిగింది. సిహెచ్ఓ. కాసిం. రజిని . సాయమ్మ సూపర్వైజర్ రవికుమార్ సిహెచ్ఓ డి.వాసుదేవ్. హెల్త్ అసిస్టెంట్ డి. నాగరాజు హెల్త్ అసిస్టెంట్ మంగ .సరస్వతి, రూప. విజయలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్: గ్రామాలను సంపూర్ణ పారిశుద్ధ్య, ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దోమలను అరికట్టి డెంగ్యూ వ్యాధిని నివారిద్దామని రాయపోల్ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ రోజుల నుండి నీటిని నిల్వ ఉంచినట్లయితే, ఆ పాత్రలో దోమలు స్థావరాలు ఏర్పాటు చేసుకుని అధికంగా ఉంటాయని దోమల వల్ల సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, విషజ్వరాలు వంటి వ్యాధులు అనేక వ్యాప్తి చెందుతాయని ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతారు. ముఖ్యంగా మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది అన్నారు. ప్రతి శుక్రవారం ప్రజలందరూ ఫ్రైడే- డ్రై డే పాటించాలన్నారు. శుక్రవారం రోజున నీటి నిల్వ చేసే పాత్రలను పూర్తిగా నీరు తొలగించి వాటిని ఆరబెట్టుకోవాలి. దాని ద్వారా ఆ పాత్రలో ఉండే సూక్ష్మజీవులు, క్రిములు చనిపోతాయి. అనంతరం మళ్ళీ నీటి నింపుకోవాలి.ఇలా చేయడం వలన దోమలు, క్రిములు వ్యాప్తి తగ్గుతుంది. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుంది. అలాగే అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలి అన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకూడదు. మన ఊరు- మన బాధ్యత ప్రజలందరూ సహకరిస్తే ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది రాము, మంజు, నీరజ, ప్రవీణ్, లింగం, ఆశా కార్యకర్తలు యాదమ్మ భాగ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: మండలం లోని రేబర్తి గ్రామంలో సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ దోమ పెరగకుండా ప్రజలు తమ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పాత టైర్స్ గానీ,పాత చెడిపోయిన కూలర్ ,పలిగిపాయిన మట్టి కుండలు ,కొబ్బరి బొండాలు ఇంటి చుట్టూ పడేయకుండా ఇట్టి సామాన్లు పడేయడం ద్వారా వర్షం నీళ్ల అగి అందులో ఏడిష్ ఈజిప్ట్ దోమ డెంగ్యూ దోమ పెరగడానికి ఆస్కారం ఉంటుందని ఆమె తెలిపారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో వర్షం నీళ్లు ఆగకుండా చూడాల్సిన బాధ్యత అందరి పై ఉందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, వార్డ్ సభ్యులు, ఏఎన్ఎం మలహాత్రి, ఆశ కార్యకర్తలు యశోద,కవిత,కనక లక్ష్మీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







రెడ్యా నాయక్ తండా పంచాయతీ రికార్డుల పరిశీలన

- సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై ఉప సర్పంచ్ గ్రామస్తుల ఫిర్యాదు
- విచారణ చేపట్టి రికార్డులు తీసుకువెళ్లిన అధికారులు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని రెడ్యానాయక్ తండా సర్పంచ్ దారావత్ శివలాల్ నాయక్ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు, అతనిపై చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ జాటోత్ సరోజ, గ్రామస్తుడు ధరావత్ సురేష్ నాయక్ లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓ ఖజా మొయినుద్దీన్ మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రెడ్డినాయక్ తండా సర్పంచ్ శివలాల్ నాయక్ పై నిధుల దుర్వినియోగంపై ఉప సర్పంచ్ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదుదారుల వాంగ్మూలాలు సేకరించి రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రికార్డులు పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ కు నిధుల దుర్వినియోగంపై నివేదిక పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్య మధు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

దళితబంధు పథకంలో ఎస్సీ ఉపకులాలకు 40 శాతం కేటాయించాలి

- ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం



నవతెలంగాణ - సిద్దిపేట

అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాలకు రెండవ విడత దళితబంధులో 40 శాతం కేటాయించాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సంగం ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం లో అయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నిపథకాలలో ఎస్సీలలో ఉన్న 57 ఉపకులాలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. మొదటివిడత దళితబంధులో ఉపకులాలు ఒక్క శాతం కూడా లబ్ది పొందలేదని , అవి కేవలం మాల , మాదిగ కులాలు, అందులో పార్టీ కార్యకర్తలకు మాత్రమే దక్కాయని అన్నారు. స్థానిక నేతలకు కమిషన్లు ఇచ్చిన వారికే దళితబంధు దక్కిందన్న విషయం అన్నీ వార్తా పత్రికల్లో ప్రధాన వార్తగా నిలిచిందని, దళితుల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే దళితులలో అత్యంత వెనుకబడిన మోచి, చిందు, హెూలియ దాసరి, మాలజంగం, బేడ బుడగజంగం, సమగర, బైండ్ల, డక్కలి, గోసంగీ, బ్యాగరి, మష్టిన్, దొంబరా, మిథ అయ్యావార్లు, ఎస్సీ 57 ఉపకులాలకు రెండవ విడత దళితబంధులో 40 శాతం కేటాయించాలన్నారు. కులధ్రువీకరణపత్రాలు ఆర్డీవోద్వారా కాకుండా తహసీల్దార్ ద్వారా ఇచ్చేవిధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాయిల లక్ష్మీనర్సయ్య చిందు, పస్తం నరహరి బుడగజంగం, ఉమ్మడి జిల్లా నాయకులు శాఖమూరి యాదగిరి హెూలియదాసరి, పిన్నింటి దాసు చిందు, ఎర్పుల నాగరాజు, మాలజంగం, దేవరాజు మాదిగజంగం, బైండ్ల మల్లేశం, బాబు బైండ్ల, కొల్లేపు ప్రభాకర్ మోచి, బైరి శ్రీనివాస్ మోచి, కర్నెకంటి రాజు డక్కలి, మహేష్ బుడగజంగం, రవి తదితరలున్నారు.

ప్రత్యేక కోర్టులో సంతకాలు చేసిన రైతులు


- మా త్యాగాన్ని గుర్తించిన సీఎం కేసీఆర్
- ప్రత్యేక కోర్టులో ఎకరాకు రూ.13 లక్షలకు అంగీకారం తెలిపిన బందారు పల్లి రైతులు



నవతెలంగాణ-తొగుట

'2వ టీఎంసీ కాలువ మూలంగా పెద్ద ఎత్తున భూమిని కోల్పోతున్నామని, మా బాధలు గమనించిన సీఎం కేసీఆర్ ఎకరాకు రూ.13 లక్షల పరిహారం అందిస్తూ అండగా నిలిస్తున్నారని మండలం లోని బందారు పల్లి రైతులు పేర్కొన్నారు. మంగళవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మంగళవారం బందారు పల్లికి చెందిన 175 మంది రైతులు అదనపు పరిహారం కోసం హైదరాబాద్‌లోని భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయంలోని ఆర్ అండ్ ఆర్ కోర్టులో సంతకాలు చేశారు. 2వ టీఎంసీ కాలువ మూలంగా బందారు పల్లి గ్రామానికి 175 మంది రైతులకు చెందిన 156 ఎకరాల భూమి కోల్పోయారు.వీరికి గతంలోనే 2013 చట్టం ప్రకారం ఎకరాకు రూ.8 లక్షల చొప్పున ప్రభుత్వం అందించిన విషయం తెలిసిందే. అదనపు పరిహారం కోర్టు ద్వారా రావాల్సి ఉండగా ప్రభుత్వం అన్ని రకాలుగా రైతు లకు అనుకూలం గా వ్యవహరించి ప్రభుత్వం కోర్టు ద్వారా ఎకరాకు రూ.5 లక్షలు ఇవ్వడానికి ఒప్పు కోవడంతో కోర్టులో భునిర్వాసితులు సంతకాలు చేశారు.అన్ని విధా లుగా సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం కేసీ ఆర్,మంత్రి తన్నీరు హరీశ్ రావు,ఎంపీ కొత్త ప్రభా కర్ రెడ్డి లకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. సంతకాలు చేసిన వారిలో సర్పంచ్ కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి,రైతులు కుంభం బాల్ రెడ్డి,లింగం పల్లి కనకయ్య, రామ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పెద్ద రాజయ్య, షేక్ కరిముల్లా, గంగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

ఐసీడీఎస్ కార్యాలయానికి కుర్చీలు బహుకరణ



నవతెలంగాణ- దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో గల ఐసిడిఎస్ కార్యాలయానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో 200 కుర్చీలను బహుకరించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి చెప్పారు.దుబ్బాక ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్ల సమావేశానికి కుర్చీల కొరత ఉందని గమనించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ కుర్చీలను బహుకరించారన్నారు.ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ కు ఈ కుర్చీలను మంగళవారం అందజేశారు.అంగన్వాడీ సూపర్వైజర్లు,టీచర్లు ఆయాలు ఉన్నారు.

మూడు రోజులపాటు యోగ మహెూత్సవం

నవతెలంగాణ- సిద్దిపేట

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హార్టఫుల్నెస్ ఇన్స్టిట్యూట్, శ్రీ రామచంద్ర మిషన్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్ యోగ మహెూత్సవం 19 నుండి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు సెంటర్ కోఆర్డినేటర్ వడ్డేపల్లి స్వరూప రాణి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఉచితంగా ఆసనాలు, ప్రాణాయామం, ముద్రలు, ధ్యానం, యోగ నేర్పించనున్నట్లు తెలిపారు. 19న సాయంత్రం 6 నుండి 7:30 గంటల వరకు, 20న ఉదయం, సాయంత్రం 6 నుండి 7:30 గంటల వరకు, 21న ఉదయం 6 నుండి 7:30 గంటల వరకు, శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు తో పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. వివరాలకు 9000305511, 9618301611 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కంటి వెలుగు ప్రారంభం





నవతెలంగాణ-దుబ్బాక: అందమైన ప్రపంచాన్ని చూడడానికి కంటి చూపు ఎంతో అవసరమని,కంటి చూపు బాగుంటేనే జీవితం రంగులమయమవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు.దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట 10 వ వార్డు (బీసీ కమ్యూనిటీ హాల్)లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాన్ని వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. పదో వార్డు ప్రజలు తమ కళ్ళను పరీక్షించుకొని అవసరమైన మందులు, కళ్లద్దాలను ఉచితంగా పొందాలన్నారు. 11వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్,మెప్మా ఆర్ పి శ్యామల,క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.శ్రీజ,కంటి వెలుగు సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్ యాదవ్,బిఆర్ఎస్ 10,11 వార్డుల అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్,ఆస రవి,డి.భాగ్యలక్ష్మి,పెద్ది లక్ష్మి,లక్ష్మీ నర్సవ్వ,వార్డు ప్రజలు,పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని హనుమతండా లో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ జాటోత్ రేణుక కాల్ రామ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని "శ్రీ వేంకటేశ్వర బిపిఈడి కళాశాల మైదానంలో" రెండ్రోజులుగా జరుగుతున్న "ముఖ్యమంత్రి (సీఎం) కప్-2023" క్రీడా పోటీలను సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మంగళవారం పరిశీలించారు.క్రీడా పోటీలను కాసేపు సరదాగా వీక్షించారు.క్రీడల్లో పాల్గొన్న యువతీ,యువకులను అదనపు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అభినందిస్తూ వారితో కరచాలనం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపిపి కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి, మండలంలోని పలు పాఠశాలల పిఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గూడెం గ్రామంలో పీఏసీఎస్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ దేవ రాజశ్రీ మంగళవారం ప్రారంభించారు. నియమాలను పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు.మాజీ ఏఎంసీ చైర్మన్ దేవ శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు,పీఏసీఎస్ సిబ్బంది,గ్రామ రైతులు హజరయ్యారు.

WANTED PRINCIPAL AND STAFF

PUB ADD,POL SCI, ECO, COMMERECE, TELUGU, ENGLISH BOTONY, ZOOLOGY, CHEMISTRY, MATHS, COM SCI, PHYSIC

NAGARJUNA DEGREE COLLEGE, GAJWEL, SIDDIPET - 9666566400

GENERAL PUBLIC NOTICE

All the general public in large is hereby informed that my client Sri. Mohammed Khaled S/o. Mohammed Abid, R/o. Sangareddy, entered into an Agreement of Sale with Smt Molla zageera bee @ Molla Jhangeer bee W/o Imam sab, R/o.H.no. 1-90 Busareddypalli Village Munipally Mandal Sangareddy, to purchase Agricultural Land bearing.No.254/ఎ Adm. 0-17 guntas, Situated at Busareddypalli Village Munipally Mandal Sangareddy District, Telangana State., bounded by: North: Road Towards busareddypalli to Malreddypet, South Land of M/s Comtel Private ltd, East: Land Of Ramshetty, and West: Agricultural land of maulan sab and Molla Mahboob bee ,and paid an Earnest amount towards the total sale consideration. That if anybody is having any objection to the proposed Sale Transaction they may contact me at my office along with proper title documents within (7) days from the date of publication of this notice otherwise my client shall proceed with the sale transaction in his favour and no claims will be entertained thereafter.

Hence this public notice.

AZHAR AHMED BAIG, Advocate,
1955, Old Mig, BHEL,
Serilingampally.
Cell: 9014145556

IN THE COURT OF HON' BLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT SANGA REDDY
OS No.328 OF 2023

Between:
Gudise Savithri and Another. ...Plaintiffs
VS
Municipal Commissoner and All Concern. ...Defendants.

NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN,

The General public are hereby informed that my client Gudise Savithri and another filed O.S. No. 328 of 2023, on the file of _Declaration of the Legal Heirs Court to declare him as Legal Heir of late Gudise Narsimlu. against all concern in respect of suit schedule property Plot bearing No 1225in Sy no 323/14 admeasuring 75 yards situated at Tellapur village,Ramachandrapuram Mandal,Sanga Reddy District bounded on:
East: Road
West: Mangali Narsimlu
North: Road
South: Neighbouring Land Owners
The Hon'ble Principle Junior civil judge court ordered to publish Notice in daily newspaper.

Therefore, the General Public are hereby informed that, if anybody has any claim or concem what so ever nature appear on 16-6-2023 at 10.30 am before the Hon'ble Junior civil Judge, in person or through your Advocate along with supporting material. Otherwise, the matter will be decided on the material available on record.

"BY THE ORDER OF THE COURT"
P.ROJA REDDY
P.RAVINDAR REDDY
Advocates.
Shankarpally Mandal
Ranga Reddy Dist
Ph no 7207447789

IN THE COURT OF HONBLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT:SANGA REDDY
OS No.329 OF 2023

Between:
Smt Sabiya Sultana and others ---PLAINTIFFS
VS.
Smt Abzal Begum and All Concern. ---DEFENDANTS.

NOTICE

TO WHOMSOEVER IT MAY CONCERN,

The General public are hereby informed that my client Sabiya Sultana and another filed O.S. No. 329 of 2023. That above said Plaintiffs have filed a suit for Declaration of the Legal Heirs to declare them as Legal Heirs of late Shake Moinuddin. against all concern in respect of suit schedule property in Sy no 443 admeasuring 0.05Gts situated at Muktakesaram village, Munipally Mandal,Sanga Reddy District bounded on:
East : Neighbouring Land Owners
West : Neighbouring Land Owners
North : Neighbouring Land Owners
South : Neighbouring Land Owners
The Hon'ble Principal Junior civil judge court ordered to publish Notice in daily newspaper.

Therefore, the General Public are hereby informed that, if anybody has any claim or concern what so ever nature appear on 16-6-2023 at 10.30 am before the Hon'ble Junior civil Judge, in person or through your Advocate along with supporting material. Otherwise, the matter will be decided on the material available on record.

"BY THE ORDER OF THE COURT"
P. ROJA REDDY
P. RAVINDAR REDDY
Advocates.
Shankarpally Mandal
Ranga Reddy Dist
Ph no 7207447789

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY
O.S.No. 336 OF 2023

BETWEEN.
Vangala Chandramouli, ...Plaintiff
AND
District Sub Registrar Sangareddy, And To All Concerned. ...Defendants

To:-
All Concerned.

NOTICE

To whomsoever concerned, of the general public is hereby informed that my client Vangala Chandra-mouli, S/o.Late.Venkat Swamy, Aged about 64 years, Occ: Retd Employee, R/o. H.I.G-172, Madhu- rasri Nilayam, Vth Phase,Near Tele Phone Exchange, KPHB Colony, Kukatpally., Take notice that the above named Plaintiff filed the Suit For Deceleration of the Legal heirs in the above suit vide O.S.No. 336 of 2023 against District Sub Registrar Sangareddy And All Concerned, In Respect of the Suit Scheduled Properties I.e., 1.That the Open Plot No.1437, in Sy.No.39 part admeasuring 300 Sq.Yards, situated at Inole Village, Sangareddy Taluk (Now Patancheru Mandal,) Medak District, (Now sangareddy District T.S... bounded by: East 40" Wide Road, West: Plot No. 1554, North: Plot No.1436, South: Plot No. 1438, 2.That the Open Plot No.1438, in Sy.No.39 part admeasuring 300 Sq.Yards, situated at Inole Village, Sangareddy Taluk (Now Patancheru Mandal,) Medak District, (Now sangareddy District) T.S... bounded by: East 40" Wide Road, West : Plot No. 1553, North: Plot No. 1437, South: Plot No.1439. The said case is posted to 01-06-2023 at 10-30 A.M for your appearance of concerned person or through an advocate, failing which the case will be decided in your absence on merits against you.

// BY ORDER OF COURT //
S.ARUN GOUD
B.Sc, LL.B.
ADVOCATE
Office: Shop No. 202,
Aksharadham Complex,
Pothireddypally X Road,
Sangareddy Mandal, & Dist.

మట్టిలో మాణిక్యం ఎర్ర బబ్లు

శ్రీ చైతన్య ఐఐటీలో స్టేట్ ర్యాంక్



నవతెలంగాణ-చేగుంట

ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో చేగుంట పట్టణానికి చెందిన ఎర్ర సుమిత్ర నర్సింలు కుమారుడు ఎర్ర బబ్లు ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య ఐఐటి అకాడమీలో 467 మార్కులతో స్టేట్ ర్యాంక్ సాధించి చేగుంట మండలానికి ఎనలేని గౌరవ ప్రతిష్టలు తీసుకొచ్చారని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, తల్లి సుమిత్ర, విద్యార్థి బబ్లు ను శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ కూలీ నాలి, హెూటల్ పెట్టి జీవనం కొనసాగిస్తూ నిరుపేద కుటుంబమైన బబ్లు తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం శ్రీ చైతన్య ఐఐటి అకాడమీలో చదివిస్తున్నారని, ఇటీవల ఇంటర్మీడియట్ వెలువడిన ఫలితాలలో స్టేట్ ర్యాంకు రావడం ఎంతో సంతోషకరమని, అలాగే బబ్లు పై చదువులకు తమ వంతు సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తానని, బబ్లు ఇంకా ఎంతో చదివి మంచి ఉత్తీర్ణతలు సాధించి చేగుంట మండలానికి మరింత పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నవీన్, గణేష్, సర్పంచ్ నెల్లూరు, నాయకులు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బం దులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని కాళ్ళాకల్ గ్రామానికి చెందిన మద్దూరి పుష్పమ్మ గత కొన్ని మాసాల క్రితం ప్రవేటు ఆసుపత్రిలో చికిత్సలు చేయించకున్నారు. కాగా రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రో త్సాహంలో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.60 వేటు మంజూర య్యాయి. దాంతో రాష్ట్ర నాయకులు పురం రవి ముదిరాజ్ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆసుపత్రులను కార్పోరేట్‌కు ధీటుగా మారుస్తు నాణ్యమైన వైద్యాన్ని అందజేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా ప్రవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకుంటే అలాంటి వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాంరెడ్డితో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై జీలుగా విత్తనాలు లభ్యం



నవతెలంగాణ- చేగుంట

రైతులు జీలుగా విత్తనాలతో ఎంతో లాభదాయకంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ అన్నారు. చేగుంట మండలం మంగళవారం రైతువేదికలో మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై జీలగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, 30 కిలోల బస్తా రూ,843లు అని తెలిపారు. ఇది సుమారు 2.20 ఎకరాలకు సరిపోతుందన్నారు. కావల్సిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని చేగుంట అగ్రోస్ రైతు సేవ కేంద్రం వెళ్లి తెచ్చుకోవాలని రైతులకు సూచించారు.

నేడు పాలీసెట్ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నంగునూరు

పదోతరగతి పూర్తి చేసి ఇంజనీరింగ్, అగ్రిక ల్చర్, వెటర్నరీ, ఉద్యాన కోర్సుల్లో ప్రవేశాల కోసం నేడు పాలీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు నంగునూరు మండలం రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాల ప్రిన్సిపల్ సూర్యనారాయణ మంగళవారం ప్రకటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల కళాశాలలు... ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ (264 మంది విద్యార్థులు), ఎస్ఆర్ కే డిగ్రీ (300), బీఎంఆర్ డిగ్రీ, పీజీ (500), ఇందూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ (380). ప్రభుత్వ డిగ్రీ ఏ సెంటర్ (500), బీ సెంటర్ (500), ప్రభుత్వ మహిళ డిగ్రీ (200), ప్రతిభ డిగ్రీ, పీజీ (232) మొత్తంగా 8 కేంద్రాల్లో 2,876 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రం లోపలికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.

సామాజిక భవనాలకు రూ.49 లక్షలు మంజూరు

ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో సామాజిక భవనాల నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు. నియోజక వర్గ అభివృద్ధి నిధుల నుంచి వీటిని మంజూరు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించారు. మెదక్ పట్టణంలోని రషీద్ కాలనీ, అజాంపుర కాలనీలో ముస్లిం మైనార్టీ యూత్ కోసం జిమ్, స్పోర్ట్స్ పరికరాల ఏర్పాటుకుగాను రూ.3 లక్షల చొప్పున రూ.6 లక్షలు, వార్డ్ నెంబర్ 30 లో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. పాపన్నపేట్ మండలం పోడ్చన్ పల్లి గ్రామంలో జనరల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు, కొంపల్లి గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, హవేళిఘనాపూర్ మండలం తొగిట గ్రామంలో ఎంపీ యుపిఎస్ స్కూల్లో బెంచెస్, బ్లాక్ బోర్డ్ మౌలిక సదుపాయల కోసం రూ. 3 లక్షలు రామాయంపేట మండలం, రాయిలాపూర్ ఎస్సీ మాదిగ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు చిన్న శంకరంపేట్ ఆర్ మండలం ధర్పల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, సంకాపూర్ ఎల్ టి ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే



పద్మాదేవేందర్ రెడ్డిని ఔరంగాబాద్ పద్మశాలి సంఘం, పోడ్చన్ పల్లి వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డికి కి మంజూరైన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక భవనాలు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, భీమరి కిషోర్ కుమార్, పాపన్నపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాశం వెంకట్రాంరెడ్డి, నాయకులు రాగి అశోక్, లింగ రెడ్డి, శ్రీనివాస్, సిద్దిరాం రెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంపై ఎంపీపీ ఆగ్రహం

వాడి వేడిగా సాగిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చేర్యాల

మండల జనరల్ బాడీ సమావేశంలో ఏపీఎం బాబురావును శ్రీనిధి రుణాలపై ఎంపీపీ, పలువురు సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోవడంతో బాబురావుపై ఎంపీపీ కర్ణాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్ణాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాలుగు రోజులలో పూర్తి వివరాలు అందించాలని, లేనియెడల ఏపిఎంతో సహా శ్రీనిధికి సంబంధించిన అందరిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తానని తెలిపారు. పెండింగ్ బిల్లులు తమకు రాలేదని అప్పుల ఊబిలో కూరుకుపోయామని పదవికి చివరి దశలో ఉన్న తమకు బిల్లులు చెల్లించి కాపాడాలని సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు.

ఇటుక బట్టీలను సీజ్ చేయాలని తీర్మానం

మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై వెంటనే రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేయాలని తీర్మానం చేశారు. మిషన్ భగీరథ వాటర్ ఎంతో నాణ్యమైనవని ఆర్డబ్ల్యూఎస్ డీఈ అనిల్ కుమార్ తెలిపారు. మిషన్ భగీరథ నీటిలో ఎన్నో రకాల మినరల్స్ ఉన్నాయని అందుకే మనదేశంలో ప్రఖ్యాతిగాంచిన టాటా గ్రూప్ అనే సంస్థ జనగామ జిల్లా కళ్లెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే ప్లాంట్‌కి టాటా వాటర్ తయారు చేయడానికి రోజుకు లక్ష లీటర్ల చొప్పున మిషన్ భగీరథ వాటర్ కావాలని



ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ వాటర్ గురించి సర్పంచులు వారి గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామంటే తాము కూడా అక్కడికి వచ్చి మిషన్ భగీరథ వాటర్ యొక్క ప్రత్యేకతను వివరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో తారిఖ్ అన్వర్, ఎంపీఓ మహబూబ్ అలీ, ఎంపీటీసీలు గూడూరు బాలరాజు, సుంకరి శ్రీదర్, గదరాజు యాదగిరి, వినోద, సులోచన, సర్పంచ్‌లు పెడతల ఎల్లారెడ్డి, సొంటి రెక్కల బిక్షపతి, పుర్మ మమత, చీపురు రేఖ,కొండపాక బిక్షపతి, షేక్ ఫకీర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు రేషన్ డీలర్ల సమ్మె నోటీసు



నవతెలంగాణ-సిద్దిపేట

రేషన్ డీలర్లకు జూన్ 5వ తేది వరకు కనీస గౌరవ వేతనం ప్రభుత్వం ప్రకటించకుంటే నిరవదిక సమ్మె చేపట్టనున్నామని పట్టణ రేషన్ డీలర్ అధ్యక్షులు వంగరి నాగరాజ్, పట్టణ సెక్రెటరీ కూర ప్రకాష్ తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళ వారం రేషన్ డీలర్లు తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ కమీషన్‌తో బ్రతకలేక, వదిలి వెళ్ళలేక, అధిక వడ్డీలకు లోబడి రేషన్ షాపులను నడుపుతు న్నామన్నారు. తమ జీవితాలు ఎదుగు బొదుగు లేక, ఆరోగ్య భద్రత లేక, పని భద్రత లేక ఎన్నో అవమానాలు భరిస్తూ, తమ బాధలను చెప్పుకోలేక పోతున్నా మన్నారు. దిగుమతి చార్జీలు సైతం తామే చెల్లిస్తున్నా మన్నారు. ఎం.ఎల్.సి. పాయింట్ల నుంచి వచ్చే ప్రతి బస్తాకు 1 కేజీ నుంచి 3 కేజీల బియ్యం తూకంలో తక్కు వగా వస్తున్నందున, నిర్వహణ భారం మోయలేక, బయటకు చెప్పుకోలేక, మనోవేధనకు గురవుతున్నామ న్నారు. ఇది తట్టుకోలేక కొందరు రేషన్ డీలర్లు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 30 వేలు చెల్లించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు అబుదు, మౌనయ్యా ,అశోక్ మల్లేశం , పోచన్న , సాయి, లక్ష్మయ్య , శీను, వీరేశం, వినయ్ సంకిత్ రెడ్డి, సందీప్, నాగేందర్, బాలాజీ, శివ, గోపాల్, సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని దౌల్తాబాద్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ డీలర్లకు గౌరవ వేతనం, ప్రతి రేషన్ షాప్ మినీ సూపర్ మార్కెట్ చేస్తామని, కమిషన్ పెంచుతామని ఎన్నో హామీలు ఇచ్చి 9 సంవత్సరాలు



గడుస్తున్నా హామీలు నెరవేర్చలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఆదేశానుసారం జూన్ 5 తారీకు లోపు తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ తాము చాలీచాలని కమిషన్‌తో అప్పుల పాలవుతున్నామన్నారు. ముఖ్యమంత్రి ఇదివరకే తమకు గౌరవ వేతనం, ప్రతి రేషన్ షాప్ మినీ సూపర్ మార్కెట్ చేస్తారని ఎట్టి పరిస్థితుల్లో డీలర్ ఇబ్బందులకు గురికాకూడదని బంగారు తెలంగాణలో బంగారు బతుకులే ఉంటాయని బహిరంగ సభలో ప్రకటిం చారన్నారు. 9 సంవత్సరాలుగా ఎదురు చూస్తూన్నా మన్నారు. కావున తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం జేఏసీ ఆదేశాలనుసారం జూన్ 5వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించని ఎడల సమ్మెచేయగలమని దౌల్తాబాద్ మండల్ ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు శ్రీనివాస్, మల్లేశం, శేఖర్ రెడ్డి, రాజిరెడ్డి, నర్సింలు, స్వామి, గణేష్, అన్నపూర్ణ, యమున తదితరులు పాల్గొన్నారు.

కాలువ డిజైన్ ఎవరి ప్రయోజనం కోసం మారుస్తారు

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో దేవాదుల ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన 8 ఆర్ కాలువ నిర్మాణం కోసం మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ షేక్ ఆరిఫా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న రైతులు గతంలో సర్వే చేసిన కాలువను కాదని ఎందుకు తమ భూములను ఇప్పుడు కాలువ నిర్మాణం కోసం సేకరిస్తారని, గతంలో చేర్యాల మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ఏఏ రైతుల పొలాల నుంచి కాలువ పోతుందో వారందరినీ పిలిచి సమావేశం నిర్వహించారని రైతులు తెలిపారు. ఆ అలైన్మెంట్‌ని ఎవరి స్వలాభం కోసం మార్చి తమ భూములలో కాలువ నిర్మిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన సర్వే ప్రకారం పాత కాలువను నిర్మించాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారం లబ్దికోసం రైతుల జీవితాలతో ఆడుకోవద్దని సమావేశానికి వచ్చిన రైతులు తహసిల్దార్ కు విన్నవించారు. పాత పద్ధతిలోనే కాలువ తీయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతుల అభిప్రాయాలను, వారు అందించిన వినతి పత్రాన్ని ఆర్డిఓకు అందజేస్తామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, అర్ఐ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, వీఆర్ఏ వెంకటేశం, రైతులు దాసరి అనిల్ కుమార్, కొట్టే గణేష్, దాసరి శివ, వీరబత్తిని అరవింద్, వంగాల మల్లయ్య, కొంట్లం మల్లేశం,కరోల్ల నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

- తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రభుత్వం రేషన్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి, జగదేవపూర్ మండల అధ్యక్షులుచెక్కల రమేష్ అన్నారు. మంగళవారం మండల రేషన్ డీలర్లతో కలిసి తహశీల్దార్‌కు సమ్మె పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఏసీ పిలుపు మేరకు మండల తహశీల్దార్‌ని కలిసి సమ్మె పత్రం అందజేసామన్నారు. రేషన్ డీలర్ల సమస్యలను 5 వ తేదీ లోపల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. లేని పక్షంలో నిరవధిక సమ్మెకు చేపడతామన్నారు. జూన్ 5 నుంచి రేషన్ షాపులు బంద్ చేసి సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ గత రెండు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో రేషన్ డీలర్లకు సముచిత స్థానం కల్పిస్తామని మరిచారన్నారు.రాష్ట్రంలో అందరికి న్యాయం జరిగిందని,కేవలం రేషన్ డీలర్లకు చాలి చాలని కమిషన్ తో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అన్నపూర్ణ నర్సింలు, డీలర్లు అనంతం, శ్రీనివాస్ రెడ్డి, రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

- సిద్దిపేట సీపీ శ్వేత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, స్టేషన్ లోపలికి వెళ్లి 5 ఎస్ ఇంప్లిమెంటేషన్‌ను పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు.ఇతర రికార్డులను తనిఖీ చేశారు. నామినల్ రోల్ ను పరిశీలించి హెచ్ ఆర్ ఎంఎస్ తనిఖీ చేసి, అలర్ట్ చేసిన డ్యూటీల ప్రకారం నామినల్ రోల్‌లో ఉండాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాలు పరిశీలించారు. ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను తనిఖీ చేశారు. పోలీస్ అధికారులు సిబ్బందితో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు. సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధినిర్వహణలో అధికారులు, సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అన్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు, అవార్డులు ఉంటాయన్నారు. ఫంక్షనల్ వర్టికల్ వారీగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని, ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని తక్షణ సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. విపిఓ పోలీస్ ఆఫీసర్ వారంలో మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్ లో ఇన్వెస్టిగేషన్ ఎస్ఓపి ప్రకారం క్రమ పద్ధతిలో ఉన్నందున ఎస్ఐ, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సతీష్, సిఐ కిరణ్, అక్కన్నపేట ఎస్ఐ వివేక్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల:

చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన భూమిగారి జనార్ధన్ గత కొన్ని సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన కుమార్తె అపెండెక్స్ వ్యాధితో బాధపడుతుండగా గత కొన్ని నెలలుగా ఎన్నో ఆసుపత్రులకు తిరిగి చాలా డబ్బు ఖర్చు పెట్టారు. కాని వ్యాధి నయం కాక డబ్బులు లేక ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఆ కుటుంబానికి అండగా మేమున్నామంటూ "ఆర్థిక చేయూత" టీం ఆధ్వర్యంలో మంగళవారం రూ.2500, నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు, 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక చేయూత టీం సభ్యులు సభ్యులు ఇప్పకాయల పవన్, అయిత శంకర్, భూమిగారి రాజేశ్, వెంకటేష్, దుబ్బాసి రమేష్, పబ్బోజు శ్రీకాంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పార్టీలు కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని అనే ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో మంగళవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ తో కలిసి ఎంపీపీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి చూపు మందగించినా, కంటి లో ఎలాంటి సమస్యలు ఉన్నా వైద్యులు చెకప్ చేసి సమస్యకు తగ్గ మందులు,కాని కళ్ళ జోళ్ళ కాని ఉచితంగా అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేష్ గౌడ్,పార్టీ గ్రామ అధ్యక్షుడు సాతెల్లి జగన్,, ఉప సర్పంచ్ మీస రవితేజ, పిఏసీఎస్ డైరెక్టర్ బైకని కమలాకర్, ఎంపీటీసీ సుల్తానా, రైతు కో ఆర్డినేటర్ రేపాక నాగేశ్వర్,పెద్దింటి మహేందర్, చంద్రమౌళి, పంచా యతీ కార్యదర్శి నవ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాడూరు గ్రామంలో

మండల పరిధిలోని తాడూరు గ్రామంలో మంగళవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ నర్ర ప్రేమల-మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ



సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి బి. సురేష్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బీవీరావు

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత బీవీరావు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి ఎమ్మెల్యేగా ఉండి గజ్వేల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా పరిశ్రమలు తీసుకొచ్చి ప్రతి మండలంలో ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చెప్పారు. అదేవిధంగా రోజురోజుకు గజ్వేల్ జనాభా పెరుగుతున్నందున ప్రజలకు అవసరపడే సౌకర్యాలతో పాటు నేరాలు అదుపు చేసేందుకు మరో రెండు పోలీస్ స్టేషన్లను గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, టూ టౌన్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా రోడ్డు విస్తరణ నోచుకోని వర్గల్ కమాన్ నుండి సంఘపురం వరకు రోడ్డు పూర్తి చేయాలన్నారు. పిడిచెడు రోడ్డు కూడా పూర్తి చేయాలని ఆయన అన్నారు. గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా నుండి ముట్రాజ్పల్లి మీదుగా గౌరారం ఎక్స్ రోడ్ వరకు నాలుగు వరుసలుగా రోడ్డును ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.



గజ్వేల్ పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్, మినీ బస్సులు నడపాలని ఆయన అన్నారు. స్థానిక బస్టాండ్ నుండి ఆర్ అండ్ ఆర్ కాలనీ బస్సులు మూడు నాలుగు పూటలు నడపాలని ఆయన కోరారు. ప్రజ్ఞాపూర్ నుండి గౌరారం వరకు రాజు రహదారిని మరింతగా విస్తరించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి కూడా గజ్వేల్ నుండే పోటీ చేస్తున్నారని ఆయన చెప్పారు.

విచ్చలవిడిగా ఇసుక అక్రమ నిల్వ

- అధికారుల చర్యలు శూన్యం

నవతెలంగాణ-బెజ్జంకి

ఇసుక అక్రమ రవాణాదారుల అగడాలకు అధికారులు సైతం తలోగ్గుతున్నారు.దీనికి నిదర్శనం మండల పరిధిలోని తోటపల్లి రిజార్వయర్ సాగు కాల్వ గట్టుపై విచ్చలవిడిగా ఇసుక అక్రమ నిల్వలు చేసి ఉన్నాయి.రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టడంలో అలసత్వం వహించడంతోనే రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు తరలిపోతోంది.కార్యలయానికే అధికారులు పరిమితమవ్వడం ఇసుక రవాణాదారులకు కలిసివస్తోంది.దీంతో గాగిల్లపూర్ గ్రామంలోని ఇసుక అక్రమ రవాణాదారుల అగడాలకు అడ్డుకట్ట వేసే అధికారులే లేకపోవడం విశేషం.కార్యలయానికి వచ్చామా?కార్యలయంలో హాజరు వేసుకున్నామా? ఇక పొద్దు గడిస్తే చాలు? ప్రభుత్వ ఉద్యోగిగా ఈ రోజు



విధులు నిర్వర్తించాం..నెల గడిచాక వేతనం దానంతట అదే వస్తుంది..అనే విధంగా నిత్యం ఆలోచన చేసే అసమర్ధ అధికారులు మండలంలో ఉండడం వల్లే పరిపాలన కుంటుపడుతుందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నిద్రావస్తలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు తాము తీసుకుంటున్న వేతనానికనుగుణంగా పనిచేస్తున్నామా? లేదా? పునరాలోచన చేసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టి ప్రకృతి ప్రసాదించిన వనరులను సంరక్షించాలని గాగిల్లపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన ఎంపీటీసీ



నవతెలంగాణ -మద్దూరు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌ను రేబర్తి వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెల్ల రాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి మాట్లాడుతూ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ నివాసంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం అని ఆయన తెలిపారు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మ సమ్మేళనం

నవతెలంగాణ-రాయపోల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ 2002-2003 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో జి.ఎల్.ఆర్ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము రాయపోల్ లో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 20 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలన్నారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అన్నారు. మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారు రుణం



తీర్చుకోలేమని తెలిపారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పిన గాని కలంపోటు తప్పదన్నారు. ఒక చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్య బుద్ధులు అభ్యసించకుండా సాధించలేమన్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,2002-2003 బ్యాచ్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కిసాన్ సేవా కేంద్రం కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ -ములుగు

నర్సాపూర్ గ్రామం ములుగు మండల్ సిద్దిపేట్ జిల్లాలో సరిక్షా సేవా సంస్థ, ఇంట్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి అగ్రికల్చర్ సస్టైనబులిటీ ప్రాజెక్ట్ ద్వారా కిసాన్ సేవా కేంద్రం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంట్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, గ్రామ ఎంపీటీసీ ఏనుగు నవ్యశ్రీ రాజేందర్ రెడ్డి, కిసాన్ సేవా కేంద్ర అధికారులు గంగా శర్మ సందీప్ యాదవ్, లావణ్య లు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు పుట్టగొడుగుల పెంపకం, ఇతర వ్యవసాయ మెలకువలు నేర్పడం జరుగుతుందని, రైతులకు ఇతర వ్యవసాయ ప్రక్రియల్లో సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

మార్కెట్ యార్డును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న రైతుల ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు చేస్తున్న విధానాన్ని రైతులను, హమాలీ కార్మికుల ను అడిగి తెలుసుకున్నారు.



మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-తొగుట

కాన్గల్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శిం చారు. మండలంలోని కాన్గల్ గ్రామానికి చెందిన సోమగారి మల్లారెడ్డి, నాగిరెడ్డి, హనుమంత రెడ్డి మాతృమూర్తి మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. గ్రామ తొలి మహిళా మండలి అధ్యక్షురాలు కుమ్మరి లచ్చవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పోతరాజు అశోక్ కుటుంబానికి రూ. 9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా మాజీ అధ్య క్షుడు భూరెడ్డిగారి విభీషన్ రెడ్డి, మండల ఉపాధ్య క్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, నంట స్వామి రెడ్డి, కాన్గల్ గ్రామ సర్పంచ్ ప్రేమల చంద్రారెడ్డి, వార్డు సభ్యులు ఐలిగొండ నారా గౌడ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కళ్యాణ్ దాస్, ఎనుముల శ్రీనివాస్,సాగర్, యాదగిరి, ఎల్లయ్య, రాజు యాదవ్, శ్రీకాంత్, సిహెచ్ అజయ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మండల సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరి అఖిల్ గౌడ్ తాతయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని, జయరాములు పంతులు కుమారుడు మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొంగర నరసింహులు, తొగుట కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనా కర్ రెడ్డి, దుబ్బాక ఐఎన్టియుసి అధ్యక్షులు చిక్కుడు బాలమల్లు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాసర్ల నరసింహులు, ముక్కెర కనకయ్య, సిద్ది సుధాకర్ రెడ్డి,నరసింహా రెడ్డి, రామస్వామి, కనకయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప దేవాలయంలో చెరకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని దొమ్మాట, సూరంపల్లి గ్రామాల్లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి ముత్యం రెడ్డి తనయుడు చెరకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. దొమ్మాట గ్రామంలో జరుగుతున్న బీరప్ప జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా సామగ్రీ కోసం రూ.5116ల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సూరంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సోమన్న గారి యాదగిరి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి, కాసిం, పంజా రమేష్, స్వామి, రమేష్, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్





ఎంపిడిఓ రాజేష్ కుమార్

నవ తెలంగాణ- దౌల్తాబాద్

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాజేష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని లింగరాజుపల్లిలో గల మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో రెండవ రోజు నిర్వహిస్తున్న సీఎం క్రీడల పోటీలను పర్యవేక్షించారు. రెండవ రోజు నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో దౌల్తాబాద్ జట్టు గెలుపొందింది. ఒక్కటే బాలికల జట్టు రావడంతో గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో వాలీబాల్ ఆటను ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గఫూర్ ఖాద్రీ, పలు గ్రామాల సర్పంచ్లు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పు వారు శ్రీనివాస్ ఎంపీవో గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్యాతండాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని గిరిజన రైతుల రాస్తారోకో

నర్సాపూర్ - తుప్రాన్ ప్రధాన రహదారిపై బైటాయింపు...

తహసీల్దార్ హామీతో ధర్నాను విరమించిన రైతన్నలు



నవతెలంగాణ-నర్సాపూర్

తమ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శివ్వంపేట మండల పరిధిలోని రెడ్యాతండా గిరిజన రైతులు మంగళవారం నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై ముళ్ళ కంప వేసి నిరసన చేపట్టారు. చెంది, గోమారం గ్రామాలకు తమ తండా దూరమవుతుందని, మా తండాలోనే ఎన్నో ఎకరాల వరి పంట సాగుచేశామని కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందేనని రోడ్డుపై బైఠాయించారు. రైతుల ధర్నాతో రోడ్డుపై వాహనాలన్నీ నిలిచిపోవడంతో విషయాన్ని మండల తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన తహసీల్దార్ శ్రీనివాస్ చారీ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి సాయంత్రంలోపు రెడ్యా తండాలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

మహర్షి పేరుతో శ్రీచైతన్య పాఠశాలను నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలో మహర్షి పేరుతో శ్రీ చైతన్య పాఠశాలను నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో మహర్షి పేరుతో శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థను నడుపుతున్నారని, దీనికి ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రజలను, విద్యార్థులను మోసం చేస్తున్నారని విద్యాశాఖ అధికారులను, ఎవరిని కూడా లెక్క చేయకుండా అడ్మిషన్ చేస్తున్నారని అలాంటి పాఠశాల ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. పర్మిషన్ లేకుండా పాఠశాలలో అడ్మిషన్లు చేస్తున్న వారిపై జిల్లా విద్యాశాఖ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు కందిరాజు, శంకర్, మణికంఠ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఘన స్వాగతం



నవతెలంగాణ హవేలీ ఘనపూర్

హవేలిఘనపూర్ మండలం కొచ్చెరువు తండా గ్రామ పంచాయతీలో రూ.160 లక్షలతో బ్రిడ్జ్ నిర్మాణం, రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ నిర్మాణాలకు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్ మూడవత్ తారీ జంలా నాయక్ ఆధ్వర్యంలో తండావాసులు పూలుచల్లి వారికి ఘనంగా స్వాగతం పలికారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను సర్పంచ్ మూడవత్ తర భాయి జమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలతో పాటు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి స్థానిక సర్పంచ్ మూడవత్ తార భాయి జేమ్లు నాయక్ హవేలీ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,సర్పంచులు సవిత శ్రీకాంత్,యామిరెడ్డి, మన్నే సరిత సాయ గౌడ్, సిద్దు యాదవ్,రవి,బాలయ్య,సిద్ధ గౌడ్ ,రమేష్ నాయక్ ,లింగం ఎంపీటీసీ చిట్యాల అర్చన శ్రీనివాస్,మంగ్యా నాయక్,మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజా గౌడ్,మాజీ ఎంపీపీ కిష్టయ్య పార్టీ మండల నాయకులు పూల్ సింగ్, రంజానాయక్ యువ నాయకులు శ్రీను నాయక్, స్వామి నాయక్ ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నవతెలంగాణ - చేగుంట : రోడ్డు ప్రమాదంలో గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... చేగుంట ఉమ్మడి మండల చెట్ల తిమ్మాయపల్లి పరిధిలోని పులిగుట్టతండాకు చెందిన బానోతు రాజు(45) ఈ నెల 14న మధ్యాహ్నం తన బైక్‌పై మాసాయిపేటకు పనిపై వెళ్లాడు. కొద్ది దూరం వెళ్లిన తరువాత దత్తాద్రి వ్యవసాయ పొలం వద్ద రోడ్డు పక్కనే ఉన్న జేసీబీ గుంతలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో రాజు తలకు, కడుపులో తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం అతడిని తిమ్మాయపల్లి ఆర్.ఎం.పి వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మల్లారెడ్డి హాస్పిటల్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతుడి కుమారుడు చందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం



నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి అన్నారు. మంగళవారం సిద్ధిపేట రూరల్ మండల స్థాయి సీఎం ట్రోఫీ క్రీడా పోటీలను ఇర్కోడ్ మోడల్ స్కూల్లో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ యువకులలో క్రీడా ప్రతిభను గుర్తించేందుకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపిక చేసిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సై కిరణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ యాదయ్య, ఎంపీడీవో సమ్మిరెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ హరిప్రసాద్, వివిధ గ్రామ సర్పంచులు ఎంపిటిసిలు క్రీడా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో డెంగ్యూ నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మూల నిర్మల సూర్య రెడ్డి, ఏఎన్ఎం చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య ఆధ్వర్యంలో రక్త, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, డెంగ్యూ వ్యాధి పై జాగ్రత్తలు తెలియజేశారు. అలాగే పాత కుండల్లో నీళ్లు నిల్వ ఉంచవద్దని దీనివల్ల దోమలు పెరిగి వ్యాధులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ రాద, వార్డ్ మెంబర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ శిక్షణ సర్టిపికేట్ల అందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

అత్యవసర గుండె పోటు బాధితులకు అందించే సీపీఆర్ చికిత్స శిక్షణ పూర్తి చేసిన ఔత్సాహికులకు మంగళవారం ఎస్ఐ ప్రవీణ్ రాజు సర్టిపికేట్లు అందజేశారు. సీపీఆర్ చికిత్స ద్వారా అత్యవసర సమయంలో ప్రాణాలు రక్షించవచ్చునని ఎస్ఐ తెలిపారు.బేగంపేట గ్రామానికి కొరి రాజేందర్ తన మొబైల్ ఫోన్ పోగోట్టుకోగా సీఈఐఆర్ ద్వారా బాధితునికి ఎస్ఐ అందజేశారు.పోలిసులు పాల్గొన్నారు.

ఇస్నాపూర్ మాజీ సర్పంచ్‌పై బ్లేడుతో దాడి

ఎమ్మెల్యే పాల్గొన్న అభివృద్ధి కార్యక్రమంలోనే దాడి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బురిగారి వెంకట్ రెడ్డిపై చిట్కుల్ వడ్డెర కాలానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి బ్లేడుతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. మంగళవారం మండలంలోని ఇస్నాపూర్‌లో పలు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరు కావడంతో పలువురు స్థానిక నేతలతో పాటు వెంకట్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఇటీవల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దివ్యాంగులకు ద్విచక్ర వాహనాల అందజేశారు. అయితే ఓ దివ్యాంగుడు ఎమ్మెల్యే తదితర నేతలతో ఫోటో దిగటానికి ప్రయత్నిస్తున్న సమయంలో వెనకాల నుంచి వచ్చిన నిందితుడు వెంకట్ రెడ్డి పై అదును చూసి బ్లేడుతో మెడపై దాడి చేశాడు. పక్కనే ఉన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెంటనే అప్రమత్తమై గన్ మెన్‌లు పక్కన ఉన్నవాళ్లంతా నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. స్వల్ప గాయాలైన వెంకట్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పటాన్‌చెరు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇస్నాపూర్ జాతీయ రహదారి పక్కన శివాజీ విగ్రహం పక్కన తన హొటల్ తొలగించడానికి వెంకట్ రెడ్డి ముఖ్య కారకుడని మనసులో కక్ష పెంచుకున్న నిందితుడు ఆయనపై దాడి చేసినట్టు సీఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

కూడవెల్లివాగులో స్నానానికి వెళ్లిన ఇద్దరు యువకుల మృతి







నవతెలంగాణ-మిరుదొడ్డి

స్నానానికి వెళ్లిన ఇద్దరు యువకులు ప్రమాధావశాత్తు కూడవెల్లి వాగులో పడి మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండలం లింగుపల్లి పరిధిలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక మండలం చేర్వాపూర్ పిట్టల వాడకు చెందిన మల్లేశం (17), విష్ణు (17) ఇద్దరు యువకులు మిరుదొడ్డి మండలం మల్లుపల్లి, లింగుపల్లి గ్రామాల్లో మామిడి కాయలు తెంపడానికి వెళ్లారు. ఎండ తీవ్రత తట్టుకోలేక లింగుపల్లి పరిధిలోని కూడవెల్లి వాగులో స్నానానికి వెళ్లి ప్రమాధావశాత్తు గల్లంతు అయ్యారు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకులు బోరున విలపించారు. మిరుదొడ్డి పోలీసులు లింగుపల్లి గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లు మహేష్ ,నాగరాజు, కిషన్ సాయం మృతదేహాలను వెలికి తీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం





నవతెలంగాణ వెల్దుర్తి

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి మాసాయిపేట్, వెల్దుర్తి మండలాల్లో సీఎం కప్ టోర్నమెంట్ రెండో రోజు కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఆయన కబడ్డీ ఆడారు. యువతను ఉత్తేజపరిచారు. క్రీడల వైపు మళ్లించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. యువత క్రీడా ప్రాంగణాలు ఉపయోగించుకొని ప్రతిరోజు ఆటలు ఆడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ హనుమన్నగారి స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, సర్పంచులు మధుసూదన్ రెడ్డి భాగ్యలక్ష్మి ఆంజనేయులు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు

నవతెలంగాణ- కొల్చారం

సీఎం క్రీడా పోటీల్లో భాగంగా రెండవ రోజు కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న పోటీల్లో నరసాపురం ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని కబడ్డీ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంత యువత కోసం క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం రంగంపేట కోనాపూర్ గ్రామాల జట్లకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ జెడ్పిటిసి మేఘమాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సీఎం కప్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించారు. అయితే తూతూ మంత్రంగా ఈ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారని మండల ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎంపీడీవో చంద్రశేఖర్ క్రీడల జెండా, జ్యోతి ఆవిష్కరణ లాంటి ఏర్పాట్లు చేయకపోవడం పట్ల తీవ్ర వ్యతిరేక తెలుపుతున్నారు. గుమ్మడిదల మండల కేంద్రం క్రీడలకు పుట్టినిల్లు అయినప్పటికీ.. ఎలాంటి హంగుఆర్భాటాలు లేకుండా ప్రారంభించడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 13 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ.. యువతకు సమాచారం ఇవ్వకపోవడంతో పాటు పలువురు సర్పంచ్‌లకు సరైన సమాచారం అందకపోవడంతో.. ఈ ప్రారంభోత్సవానికి గుమ్మడిదల, బొంతపల్లి గ్రామాల వాలీబాల్ జట్లు మాత్రమే పాల్గొన్నాయన్నారు. 15 నుంచి 36 ఏండ్లు గల వారందరూ పాల్గొనే ఈ క్రీడల్లో.. కేవలం రెండు జట్లు మాత్రమే పాల్గొనడం పట్ల తీవ్ర అసహనాన్ని తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యక్షులు కే ప్రభాకర్, జడ్పిటిసి కుమార్ గౌడ్ ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ సుజాత, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ మొగులయ్య, నాయకులు ఏం నరేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తుపాకుల రాజు, సంఘం శేఖర్ గౌడ్, దేవేందర్ రెడ్డి, అలిటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, ఆంజనేయులు యాదవ్, చక్రపాణి, వినోద్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రెండు గ్రామాల క్రీడాకారులు ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.